website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-
జనవరి 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-







మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు




మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥లు
ఉచితం

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను
తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది.
వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక
చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు
" సాయి సన్నిధి " పత్రిక పంపబడును.

కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం
పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/-
పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

**జనవరి 31వ తేది వరకు మాత్రమే ఈ అద్భుత అవకాశం కలదు.**



# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

**కొద్ది కాపీలే కలవు, త్వరపడండి.**



ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికీ ఉపయోగపడును.

ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D.
పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన
రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

<u>గమనిక</u>:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. <u>చిరునామా</u> :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**

**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తున్నది

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్


| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.

ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**<u>గాయత్రి మంత్రం</u>**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 14 (9) జనవరి 2017 సంచిక : 10**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| ఫిబ్రవరి నెల శుభముహుర్తాలు | : 6 |
| తమిళనాడు ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్న "అమ్మ" | : 7 |
| జయలలిత మరణం గురించిన రహస్యాలు మాదగ్గరున్నాయి-లీజియస్‌క్రూ | : 8 |
| అలి పెద్దకార్పొరేషన్‌గా బ్రాహ్మణ కార్పొరేషన్ | : 9 |
| స్వయంకృషే...ఆయన పెట్టుబడి | : 10 |
| బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి | : 11 |
| పుట్టినతేదీ ప్రకారం 2017లో మీకు ఏవిధంగా ఉండబోతుంది | : 12 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు-1 | : 13,14,15 |
| ప్రధాని మోడికి,కాంగ్రెస్ నాయకురాలు సోనియాకు దేవాలయాలు | : 16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| జనవరినుండి డిసెంబరు ఏనెలలో పుట్టినవారు ఏ రత్నం ధరిస్తే మంచిది | : 19 |
| పుట్టినతేదీకి,సంపాదనకు గల సంబంధం ఏమిటో చూడండి! | : 20 |
| శివదీక్షతో అద్భుత ఫలితాలు | : 21 |
| **ధారావాహికం:**వ్యక్తిత్వ వికాసం: గంటమోగకపోవడానికి 32కారణాలు | : 22 |
| కనకాధారస్తోత్రం శంకరులవారు బంగారు ఉసిరక్కాయలు కురిపించిన ఇల్లు ఇదే | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు సీతాదేవి -శ్రీలక్కరాజు | : 24 |
| వార్తలు | : 25 |
| **ధారావాహికం:** సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | : 26,27 |
| **ధారావాహికం:** పురాణమీమాంస | : 28 |
| మహిళాపేజి:చాణుక్యుడు స్త్రీ గురించి చెప్పిన 11 విషయాలు | : 29 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం-ప్రతిరోజు వేడినీళ్ళలో నిమ్మరసం కలుపుకొని త్రాగండి | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-సత్సంగత్వం | : 32 |
| పధయజ్ఞం-1 | : 33 |
| జనవరి రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| ఒంగోలు వివాహ సమాచారం | : 37 |
| వివాహ పరిచయవేదికల సమాచారం-ప్రకటనలు | : 38 |


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

**సలహాను సంకల్పంతోగాక ఫలితంతో భేరీజు వేయాలి.**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కుట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం: మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్9966250595కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.**

- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ **ఆన్‌లైన్** సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,**మార్కాపురం శాఖకు **మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా** లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు **పోస్టాఫీసులో 0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

***చందాదారులకు విజ్ఞప్తి:*** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివ రాలు తెలుపలేకపోతున్నాం. -సంపాదకులు.


## ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ నుండి లబ్ధిపొందిన చైతన్య పథక లబ్ధిదారుల సక్సెస్ స్టోరీలు పంపండి!

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ వారు రూపొందించిన "చైతన్య" పథకం ద్వారా లబ్ధి పొందిన బ్రాహ్మణ సోదరీ సోదరీమణులు వారి సక్సెస్ స్టోరీలు, అంటే ఎంత మొత్తం ఋణం తీసుకున్నారు. ఏ వ్యాపారం/పరిశ్రమ పెట్టారు తద్వారా మీకు, మీకుటుంబానికి కలిగిన ఆర్థిక తోడ్పాటు గురించి వివరించండి.మీ ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తాంష ఇంకెందుకు ఆలశ్యం వెంటనే పంపించండి మహాశయా! మరొకరి స్ఫూర్తి దారులుగా నిలవండి!!-

- సంపాదకులు

**సలహాలు పుచ్చుకో లేని వారికి సహాయం చేయలేము.**

గాయత్రి యంత్రం





# సంపాదకీయం

## ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్

## బ్రాహ్మణుల పాలిట కామధేనువే!

పేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ కార్పొరేషన్ నిజంగా కామధేనువే. భారతదేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు ఇది భగవత్ సంకల్పమే అనుకోవాలి. బ్రాహ్మణుల పట్ల చంద్రబాబుకు సదభిప్రాయం లేదని,వారి పట్ల కనీస సానుబూతికూడా లేదని గట్టిగా భావించే బ్రాహ్మణులు ఎందరో ఉన్నారు. అయితే మన ఆరాధ్యదైవం గాయత్రిమాతే ఆయనలో ప్రవేశించిందని చెప్పాలి. అందుకే కాకతాళీయంగా ఎన్నికల్లో వాగ్దాల్లో ఒకటైనా,కార్యరూపం దాల్చడం,అపుడే రెండు సంవత్సరాలు పూర్తికావడం విశేషమనే చెప్పాలి.

అన్ని వెల్‌ఫేర్ కార్పొరేషన్ల మాదిరిగా ఇదీ అంతేలే అన్న అభిప్రాయం నాకు ఉంది. ఎందుకంటే వాటిలో రాజకీయ ఒత్తిడి,అవినీతికి అవకాశం ఎక్కువగా ఉన్నదనే చెప్పాలి. నిజమైన పేదవానికి ఈ సంక్షేమ ఫలాలు అందుకోలేని పరిస్థితి ఏర్పడేది. అయితే ఈ కార్పొరేషన్‌లో దరకాస్తు స్వీకరణ నుంచి మంజూరుచేసిన పైకం నేరుగా ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో జమ చేయడం వంటి చర్యలు పారదర్శకంగా సాగుతుండడం చాలా సంతోషమైన విషయం. కార్పొరేషన్‌కు దశా,దిశాలేకుండా ఏదో నడుస్తుందిలే అన్న తప్పుడు అభిప్రాయం నాకు ఉంది. నేను జనవరి 3వతేదీన విజయవాడలో కార్పొరేషన్‌వారు జరిపిన సమావేశానికి హాజరయ్యాను. వారి విజన్ చాల గొప్పగా అనిపించింది. కృష్ణార్జునులుగా సంస్థ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు,వెంకట్ చంగవల్లి వంటి మేథావుల సారధ్యంలో నడుస్తుంది. వారి తపన,ఆశయం,లక్ష్యం బ్రాహ్మణుడ్ని తప్పక చైతన్య పరుస్తుందని భావిస్తున్నాను.

పేద బ్రాహ్మణునికి విద్యా,వైద్య,శిక్షణ,ఉపాధి,ఆశ్రయం,జీవనం(భృతి),రక్షణ(ఆస్తులకు) వంటి సప్త పదులు కల్పించడం వంటి విజన్ వల్ల ప్రతి పేద బ్రాహ్మణుడు లబ్ది పొందుతాడు. మానవునికి ఇంతకంటే కావలసిందేదీ లేదు. వీటిని దాటితే అత్యాశే అవుతుంది. ఇక రాజకీయంగా ఎదగడం కావాలి. దానికి నాయకత్వ లక్షణాలు నేర్వాలి. అందుకై కార్పొరేషన్ ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అర్చక,పురోహిత,క్యాట్రింగ్ వంటి వారికి పెళ్ళిళ్ళు పెద్దసమస్య అయ్యింది. దీనివల్ల బ్రాహ్మణ జనాభా తగ్గే పరిస్థితి ఏర్పడింది. ఆడపిల్లలకు,వారి తల్లితండ్రులకు కోర్కెలు ఎక్కువై సరైన సమయంలో వివాహాలు జరగడంలేదు. ఇంతలో అన్యమతస్థులు,అన్యకులస్థులో మన ఆడపిల్లల్ని ఎగరేసుకొని పోతున్నారు. ఈ ప్రమాదాన్ని నివారించాలి. దీనికై యువతరం పెడద్రోవ పట్టకుండా మంచి ప్రవచకులద్వారా ప్రబోధాలు ఇప్పించి సక్రమ మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కేవలం కార్పొరేషన్‌మీదే కాదు, తోటి బ్రాహ్మణుడిపై కూడా ఉందని గుర్తెరిగి అడుగులు వేయాలి.



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# ఫిబ్రవరి నెల శుభ ముహూర్తాలు పండుగలు,సెలవు దినములు

**మాఘమాసం**

**ఫిబ్రవరి-1వ తేది** - బుధవారం,మాఘ శుక్ల పంచమి ఉత్తరాభాద్ర మేష ఉదయం గం.11.56లకు వివాహం,వ్యాపారం, గృహారంభం, గృహప్రవేశం,మాఘ శుక్ల తదియ శతభిషం వృశ్యిక రాత్రి గం.2.06ని.లకు వివాహం.

**ఫిబ్రవరి-2వ తేది** - గురువారం,మాఘ శుక్ల సప్తమి అశ్వని వృశ్చిక రాత్రి గం.1.50లకు వివాహం.

**ఫిబ్రవరి-3వ తేది** - శుక్రవారం,మాఘ శుక్ల సన్తమి అశ్వని మేష ఉదయం గం.11.48లకు వివాహం.

**ఫిబ్రవరి-13వ తేది** - సోమవారం,మాఘ బహుళ తదియ ఉత్తరాభాద్ర మేష ఉదయం గం.11.08లకు వ్యాపారం.

**ఫిబ్రవరి-15వ తేది** - బుధవారం,మాఘ బహుళ పంచమి హస్త మేష ఉదయం గం.11.01లకు వివాహం,వ్యాపారం.
మాఘ బహుళ పంచమి చిత్తా వృశ్చిక రాత్రి.గం.12.59లకు వివాహం.
మాఘ బహుళ పంచమి చిత్తా మకరం తెల్లవారుఝామున గం.5.45ని।7లకు వివవాహం.

**ఫిబ్రవరి-16వ తేది** - గురువారం,మాఘ బహుళ షష్ఠి చిత్తా వృషభ మధ్యాహ్నం గం.12.24లకు వివాహం,వ్యాపారం.
మాఘ బహుళ షష్ఠి స్వాతి మకర తెల్లవారుఝామున గం.5.41ని॥లకు వివవాహం.

**ఫిబ్రవరి-17వ తేది** - శుక్రవారం,మాఘ బహుళ సప్తమి స్వాతి మేష ఉదయం గం.10.53లకు వ్యాపారం, గృహారంభం.
మాఘ బహుళ సప్తమి స్వాతి వృషభ మధ్యాహ్నం గం.12.20ని॥లకు వివాహం,వ్యాపారం,గృహారంభంజ

**ఫిబ్రవరి-18వ తేది** - శనివారం,మాఘ బహుళ పంచమి అష్టమి అనూరాధ మకర తెల్లవారుఝామున గం.05.33లకు వివాహం.

**ఫిబ్రవరి-19వ తేది** - బుధవారం,మాఘ బహుళ అష్టమి అనూరాధ మేష ఉదయం గం.10.45లకు వివాహం,వ్యాపారం, గృహారంభం, గృహప్రవేశం.

**ఫిబ్రవరి-19వ తేది** -ఆదివారం,మాఘ బహుళ అష్టమి అనూరాధ వృషభ లఘ్నం మధ్యాహ్నం గం.12.12 లకు వ్యాపారం, గృహా రంభం.

**ఫిబ్రవరి-22వ తేది** - బుధవారం,మాఘ బహుళ ద్వాదశి ఉత్తరాషాడ మకర తెల్లవారుఝామున గం.05.15 లకు వివాహం.

**పాల్గుణ మాసం ఫిబ్రవరి 27 నుండి మార్చి 27 వరకు.**

**మార్చి-1వ తేది** - బుధవారం,పాల్గుణ శుక్ల తదియ రేవతి మేష ఉదయం గం.10.06 లకు వివాహం,వ్యాపారం, గృహారంభం, గృహప్రవేశం,అన్న ప్రాశన,- పాల్గుణ శుక్ల తదియ రేవతి వృషభ ఉద॥ 11.33ని॥లకు వివాహం,వ్యాపారం,గృహారంభం.

**మార్చి-2వ తేది** - గురువారం,పాల్గుణ శుక్ల చవితి అశ్వని వృషభ ఉదయం గం.11.29 లకు వివాహం,వ్యాపారం, గృహారంభం.

**మార్చి-4వ తేది** - శనివారం,పాల్గుణ శుక్ల సప్తమి రోషిణి మకర తల్లవారుఝాము గం.04.38 లకు వివాహం.

**మార్చి-5వ తేది** - ఆదివారం పాల్గుణ శుక్ల అష్టమి రోహిణి మీన ఉదయం గం.07.27లకు గృహారంభం, గృహప్రవేశం.

**మార్చి-8వ తేది** - బుధవారం,పాల్గుణ శుక్ల ఏకాదశి పునర్వసు వృషభ ఉదయం గం.11.05లకు వివాహం,వ్యాపారం.

**మార్చి-9వ తేది** - గురువారం,పాల్గుణ శుక్ల ద్వాదశి పుష్యమి మీన ఉదయం గం.07.11లకు గృహారంభం.

**మార్చి-10వ తేది** -శుక్రవారం,పాల్గుణ శుక్ల చతుర్ధశి మఘా వృశ్చిక రాత్రి గం.11.28లకు వివాహం.

**మార్చి-12వ తేది** - ఆదివారం,పాల్గుణ బహుళ పాద్యమి ఉత్తర వృశ్చిక రాత్రి గం.11.21లకు వివాహం.

**మార్చి-13వ తేది** - సోమవారం,పాల్గుణ బహుళ పాద్యమి ఉత్తర వృషభ ఉదయం గం.10.45లకు వ్యాపారం.

**శుక్రమౌఢ్యమి 20-3-2017 సాయంత్రం గం.4.58ని।ల నుండి 30-3-2017 మధ్యాహ్నం గం॥ 3.50 వరకు కలదు.**

## ఫిబ్రవరి నెల పండుగలు,సెలవులు

**1వతేది** శ్రీపంచమి
**3వతేది** రధసప్తమి,సూర్యజయంతిచనర్మదా జయంతి
**4వతేది** భీష్మాష్టమి
**6వతేది** ధనిష్టకార్తె
**7వతేది** భీష్మ ఏకాదశి
**9వతేదీ** విశ్వకర్మ జయంతి
**10వతేది** చంద్రగ్రహణం
**11వతేది** సౌభాగ్యప్రాప్తి వ్రతం
**12వతేది** కుంభ సంక్రమణంచవాలెంట్స్‌డే,
**19వ తేది** శతభిషకార్తె
**24వతేది** మహాశివరాత్రి ప్రదోషవ్రతం.**28వ తేది** చంద్ర దర్శనం

**మృత్యువు కంటే వృద్ధాప్యాన్ని చూసి ఎక్కువ భయపడాలి.**

# తమిళనాడు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న "అమ్మ" వీరనారీమణి మన "జయలలిత"



ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి విద్యలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి,కుటుంబ ఆర్ధిక స్తోమతకు తలొగ్గి,తన తల్లి కోరికపై జీవితాన్ని కళారంగంవైపుకు దృష్టిమరల్చుకొని,ఆ రంగాన తన హావ,భావాలతోపాటు ముద్దులొలికే మాటలకు ఆ తరం యువతరం హృదయాలలో కధానాయికగా వెలుగొంది, అనుకోని అతిధిగా రాజకీయరంగాన అడుగుపెట్టి తన జీవిత గమ్యం ప్రజల హృదయాలలో**"అమ్మ"**గా స్ధానం పొందిన జయలలితను నేటి తరం,భావితరాలు కూడా మర్చిపోలేరు.అన్నిటికన్నా గొప్ప విషయం. ఆమె బ్రాహ్మణ యువతి కావడమే.అవకాశాలు అందరికీ రావు.అందిపుచ్చుకోవడమే ఆమె చేయగలిగింది.


1948 ఫిబ్రవరి 24వ తేదీన జయరామ్,వేదవల్లిలకు కర్ణాటకలోని మెల్‌కోట పండవపుర తాలూకా మాండ్యజిల్లా (అప్పట్లో మైసూర్ రాష్ట్రం)జయలలిత జన్మించారు. వీరిది తమిళ బ్రాహ్మణ (అయ్యంగార్) కుటుంబం.జయలలిత పాఠశాల మరియు కళాశాలలో ఎప్పుడూ ప్రధమ శ్రేణిలో మార్కులు సాధించేవారు.ఆమె మైసూర్‌లో నివసిస్తున్నప్పుడు "జయ విలాస్".లలిత విలాస్" అనే పేర్లతో ఉండేవి. వారి తాత నరసింహన్ రంగాచారి యొక్క సేవలో మైసూర్ రాష్ట్రంలో ఒక సర్జన్‌గా,సంస్ధాన్ ఆస్ధాన వైద్యునిగా పనిచేశారు.జయలలిత తండ్రి జయరాం న్యాయవాది,ఆయన దబ్బంతా దుబారాగా ఖర్చుచేసి జయలలిత చిన్నవయసులోనే మరణించాడు. 1950లో వితంతువైన జయలలిత తల్లి వేదవల్లి బెంగుళూరులో ఆమె తండ్రి దగ్గరకు వెళ్ళారు.వేదవల్లి ఎయిర్ హోస్టస్‌గా పనిచేసింది. 1950లో జయలలిత పిన్ని అమృతవల్లితో మద్రాసు వెళ్ళారు.తల్లి ఒత్తిడితో జయలలిత చదువుకు స్వస్తి చెప్పి నాటక రంగంలోను, అనంతరం చలనచిత్ర రంగంలోను అడుగుపెట్టారు. 1972లో తమిళనాడు ప్రభుత్వంచే "కళైమమణి" బిరుదు పొందారు. ఆమె అనేక డాక్టరేట్లను ,ఇతర గౌరవ పురస్కారములు అందుకున్నారు. 1991 మరియు 2016 వరకు మధ్య 14సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేశారు. అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏ.ఐ.డి.యం.కె) ఆమె ప్రధాన కార్యదర్శిగా ఉండి ఆ కేడర్‌కు ఆమె **"అమ్మ"**గా పిలువబడ్డారు.తమిళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉండి అధికార పార్టీకి ఒక ధీరోధాత్త మహిళగా పోరాడి,**పురట్చీ అంటే విప్లవనాయకులుగా** పేరొందుకున్నారు.

జయలలిత 1960లో తమిళ చలనచిత్రంలో ప్రవేశించి,తెలుగు,కనడ,హిందీ భాషలకు చెందిన సుమారు 140 చిత్రాల్లో నటించారు. జయలలిత ముద్దుపేరు **"తమిళ సినిమా రాణి"**.ఒక నటిగా కాకుండా బహుముఖ ప్రజ్ఞను మరియు నృత్యనైపుణ్యాలతో ప్రశంసలు అందుకున్నారు. రాజకీయ రంగంలో మొట్టమొదటగానే ఆమె రాజ్యసభ సభ్యురాలుగా పనిచేశారు. యం.జి.ఆర్ మరణానంతరం 1989 ఎన్నికల్లో ఆమె ప్రతిపక్ష నేత అయ్యారు. అతి తక్కువ వయసులోనే ముఖ్యమంత్రిగా కాగలిగిన మహిళ ఈమె.భారతదేశంలో నెలకు ఒక్క రూపాయి జీతం తీసుకున్న మొట్టమొదటి మహిళ జయలలిత. అయితే ఆమె పెంపుడు కొడుకు పెళ్లికోసం ఆమె కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఒక అవినీతి పరురాలైన అపవాద,కోర్టు కేసులు ఆమెను చుట్టుముట్టాయి. 1988 సాధారణ ఎన్నికల సమయంలో అన్నా డి.యం.కె కి , అప్పటి బి.జె.పి ప్రభుత్వ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రభుత్వం మద్దతు వైదొలగింది. మరో సాధారణ ఎన్నికల్లో కేవలం ఒక సంవత్సరం తర్వాత ఏ.ఐ.డి.యం.కె అధికారంలోకి తిరిగి 2001లో జయలలిత వ్యక్తిగత కేసుల కారణంగా ఆమె పోటీచేయలేకపోయారు. తర్వాత 6నెలలకే ఆమె నిర్దోషిగా రుజువు కావడంతో ఆమె తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలుపొంది,ముఖ్యమంత్రి అయ్యారు.2006-2011 ఆమె పార్టీకి ప్రతిపక్షం లేకుండా పోయింది.ఆమె అమ్మ క్యాంటిన్లు,అమ్మ ఉప్పు,అమ్మ మినరల్ వాటర్ వంటివి ప్రభుత్వ పరంగా సంక్షేమ కార్యక్రమాలుగా ప్రజలకు దగ్గరయ్యాయి.2015మేలో ఆమె మళ్ళీ మరికొన్ని అవినీతి కేసులు ఆమెను చుట్టిముట్టి జైలు జీవితం గడపాల్సి వచ్చింది. అనంతరం అవికూడా వీగిపోయి తిరిగి ముఖ్యమంత్రిగా నిలబెట్టాయి. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె తిరగి ఎన్నిక కాబడి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు.

2016 సెప్టెంబర్ 22వతేదీన ఆమె తీవ్ర అస్వస్తతకు గురి అయి 75రోజుల తర్వాత 5డిసెంబర్ 2016న మృతిచెందారు. ఈమె మృతికి తమిళనాడు దు:ఖసాగరమయ్యింది. భారతదేశం ఒక రోజు సంతాపం ప్రకటించగా,జాతీయ సంతాపంగా సగం ఎత్తులో జెండా ఎగురుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఉంచింది. డిసెంబరు 6వతేదీ నుండి 12 వరకు (ఏడు రోజులు) తమిళనాడు ప్రభుత్వం సంతాప దినాలుగా ప్రకటించింది. పుదుచ్చేరి ప్రభుత్వం,పంజాబ్ ప్రభుత్వం,ఉత్తరాఖండ్,బీహార్ ప్రభుత్వాలు సంతాపం వ్యక్తపరిచి,ఒకరోజు సెలవును ప్రకటించాయి.

# జయలలిత మరణం గురించి రహస్యాలు మాదగ్గర ఉన్నాయ్-లీజియస్‌క్రూ.

**జ**యలలితకు మరణం గురించి వివరాలు తమ దగ్గర ఉన్నాయి,తాము నోరువిప్పుతే భారత దేశంలో రాజకీయ అలజడి బాంబు పేలుతుందని హ్యాకింగ్ సంస్థ లీజియన్‌క్రూ ప్రకటించింది. గతంలో రాజీవ్‌గాంధీ,విజయ్‌మాల్యాల ట్విట్టర్ అకౌంట్లను హ్యాక్ చేసిన సదరు సంస్థ.తాజాగా అపోలో వైద్యశాలకి సంబంధించిన సర్వర్లు అన్నీ తమ ఆధీనంలోకి తీసుకున్నామని చెబుతుంది. దేశంలోని రాజకీయ ప్రముఖులు కీలక జర్నలిస్టుల సమాచారం సైతం తమ గుప్పెట్లో ఉందని సంచలనం వార్తను బహిర్గతం చేసింది. వాషింగ్‌టన్ పోస్టుకు అందిన చాటింగ్ ద్వారా లీజియన్‌క్రూ అనే హ్యాకింగ్ సంస్థ ఈ విషయాలను తెలిపింది.



**లీజియస్‌కూ్ర ఇచ్చిన వివరాల ప్రకారం:**

1.అపోలో ఆసుపత్రికి సర్వర్లకు సంబంధించిన వివరాలన్నీ తమవద్ద ఉన్నాయి.

2.అందులో భారత దేశ రాజకీయ ప్రముఖులు,బడా వ్యాపారులు,సినీ హీరోల డేటా ఉంది.

3.జయలలిత మరణానికి సంబంధించిన పూర్తి సమాచారం మేము హ్యాక్ చేశాం.

4.ఈ సమాచారాన్ని బయటికి చెపితే భారత్‌లో అలజడి రేగడం ఖాయం.

5.కల్లోల వాతావరణాన్ని సృష్టించే సమాచారం తమ గుప్పెట్లో ఉందని షాక్‌కు గురిచేసింది లీజియస్ గ్రూపు.

6.లీజియస్ గ్రూపు చెప్పినట్లుగానే చెపితే గుట్టు కట్టయ్యే అవకాశాలు లేకపోలేదు.తమిళనాడుతో పాటుగా దేశవ్యాప్తంగా రాజకీయ అలజడి రేగడం ఖాయంలా కనిపిస్తుంది.

అయితే ఈ సమాచారం విడుదలపై మాత్రం తెలిసి ఇప్పటివరకు ఎటువంటి వివరాలే ఇవ్వలేదు. కానీ పలు భారత సర్వర్ల నుంచి సేకరించి క్రోడీకరించిన సమాచారంలో భారత్ ప్రముఖులకు సంబంధించిన డేటా ఉందని మాత్రం తెలిసింది.ఈ సంస్థ చాలాకాలంగా ప్రపంచవ్యాప్తంగా సర్వర్లను హ్యాక్ చేస్తుంది.ఇటీవలే కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ వివాదస్పద పారిశ్రామిక వేత్త విజయ్‌మాల్య, జర్నలిస్టులు బర్ఖాదత్,రవిష్‌కుమార్ వంటి ప్రముఖులు ట్విట్టర్ ఖాతాలను హ్యాక్ చేసింది ఈ సంస్థే కావడం గమనార్హం.

# చంద్రబాబు,కే.సి.ఆర్.మోడీలకు 2017లో వాసు స్వామి చెప్పిన జాతకం!



2017 ఫిబ్రవరి 26నాటికి శని వృశ్చికరాశి నుండి ధనుస్సు రాశిలోకి వస్తుంది. దీనివల్ల మన ప్రధాని నరేంద్రమోడి,తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు కే.సి.ఆర్,చంద్రబాబు నాయుడుకు ఇక మంచి రోజులు లేవని,దీనివల్ల ముగ్గురికీ రానున్న రోజులు తీవ్ర గడ్డురోజులని ప్రముఖ ఆస్ట్రో గురు వాసు స్వామి వెల్లడిస్తున్నారు. ఈమేరకు వీడియో యూట్యూబ్‌లో హల్‌చెల్ చేస్తున్నది.2009,2012,2014,సంవత్సరాలు శని మూలంగా పెను మార్పులు వచ్చాయి.అలాగే 2017లో కూడా ఉపద్రవాలు రాగలవని ఆయన హెచ్చరిస్తున్నారు.2016 మే 24వతేదీ నుండి జూన్ 8వతేదీలలో నరేంద్రమోడి,కే.సి.ఆర్,చంద్రబాబు ముగ్గురి ప్రమాణస్వీకారం జరిగింది.ఈ సమయంలో కాలసర్ప దోషం ఉంది. రానున్న రెండున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నాయకత్వ మార్పు వస్తుందని ఆయన చెబుతున్నారు. కే.సి.ఇర్ కు విచిత్రమైన ఆలోచనతో ముఖ్యమంత్రిగా ఆయన కుమార్తె కవితకు అవకాశం ఇస్తారని,అలాగే చంద్రబాబుకు నరాల సంబంధమైన వ్యాధి తీవ్రతతో ఆయన కోడలు బ్రాహ్మణికి ముఖ్యమంత్రిని చేస్తారని వాసు స్వామి బల్లగుద్ది మరీ చెబుతున్నారు.

గతంలో తాను ఎన్నో విషయాలపై జాతకం చెప్పానని,అవన్నీ నిజమయ్యాయని వాసు స్వామి అంటున్నారు.తాను నెగటివ్ చెప్పిన విషయాలన్నీ నిజమయ్యాయని ఆయన అన్నారు. జాతకదోషాలను చెప్పేందుకు మొహమాటపడకుండా,నిజమైన జ్యోతిష్కర్త నెగటివ్ ఉన్నా నిర్భయంగా చెప్పాలన్నారు. మంచి చెప్పకున్నా ఫర్వాలేదని,చెడు మాత్రం తప్పక చెప్పాలని ఆయన అన్నారు. నరేంద్రమోడీకి కూడా గడ్డుకాలమేనని, ఆయన తీసుకునే నిర్ణయాలు రాను రాను ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తాయని ఆయన అన్నారు.**కొసమెరుపు:**- వాసుస్వామి పేరెత్తకుండానే చంద్రబాబు జ్యోతిష్కులు శ్రీనివాసగార్గేయ చంద్రబాబు ఆరోగ్యానికి ఎలాంటి ఢోకాలేదని చెబుతున్నారు.

చదవండి! **సాయిసన్నిధి** బాబా ఆత్మీయుల మాసపత్రిక
వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-




# 'అతిపెద్ద కార్పొరేషన్‌గా" బ్రాహ్మణ కార్పొరేషన్"

## 110నియోజకవర్గాల కో ఆర్డినేటర్ల నియామకం-


## సుదీర్ఘంగా 11గంటలు జరిగిన కోఆర్డినేటర్ల శిక్షణ

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ సంస్థగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ రూపుదిద్దుకుంటుందని, రాష్ట్రంలోనే ఇతర ఏ కార్పొరేషన్లకు లేని విధంగా బ్రాహ్మణ కార్పొరేషన్‌కు జిల్లా స్థాయిలో కో ఆర్డినేటర్లను నియమించారు. 15 మంది జిల్లా కో ఆర్డినేటర్లు,110మంది మున్సిఫల్ కో ఆర్డినేటర్లకు తొలిసారిగా జనవరి 3వతేదీనరాష్ట్రస్థాయిలో కో-ఆర్డినేటర్ల సమావేశానికి విజయవాడ మివ్వార గ్రాండ్‌లో నిర్వహించారు. కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావు,యం.డి.వెంకట్ చెంగవెల్లి ఆధ్వర్యంలో ఈ 11 గంటలపాటు సమావేశం జరిగింది. సమావేశంలో చైర్మన్ కృష్ణారావు మాట్లాడుతూ పురపాలక సంఘాలకు నియమించిన కో-ఆర్డినేటర్లను నాటి నుంచి నియోజకవర్గాల కోఆర్డినేటర్లగా మారుస్తున్నట్లు తెలిపారు. అర్బన్,రూరల్ నియోజక వర్గాల్లో కలిసి ఉన్నచోట ఆ రెండింటికి సంబంధించిన కార్పొరేషన్ కోఆర్డినేటర్లే కొనసాగుతారని ఆయన అన్నారు. వీరికి ప్రతినెలా రూ.5వేలు గౌరవ వేతనం ఇస్తామన్నారు. కార్పొరేషన్ ఇస్తున్న పథకాలను ప్రతి నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి అందేలా చూడాల్సిన బాధ్యత వీరిదే అన్నారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలోనే కార్పొరేషన్ పనిచేస్తుందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ తోపాటు సంస్థను బలోపేతం చేసేందుకు అనుబంధంగా ఏర్పాటు చేసిన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేయాల్సిన బాధ్యత కో ఆర్డినేటర్లపైనే ఉందన్నారు.దేశంలోనే ఇతర ఏ ప్రభుత్వ సంక్షేమ సంస్థ ఇవ్వలేని విధంగా సబ్సిడీ ఋణాలు,స్కాలర్‌షిప్‌లు బ్రాహ్మణ కార్పొరేషన్ మాత్రమే ఇచ్చిందని అన్నారు. గత ఏడాది 11వేల107మందికి లబ్ది చేకూర్చగా,ఈ ఏడాది ఇప్పటి వరకు 23వేల 528మంది బ్రాహ్మణులకు లబ్ది చేకూర్చామని, మార్చి నాటికి 39వేల 718 మందికి లబ్ది చేకూర్చుతున్నామన్నారు.





బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలేకాకుండా ఇతర కార్పొరేషన్ పథకాలు ఆయా వర్గాలకు అందేలా బాధ్యతలు తీసుకోవాలని కో ఆర్డినేటర్లు ఈ దిశగా కృషిచేయాలన్నారు. ఈ పథకంలో ఎక్కడ అవినీతి ఎక్కడ జరిగినా తరచు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. బ్రాహ్మణ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ సి.ఇ.ఓ అభిజిత్ జయంతి మాట్లాడుతూ కార్పొరేషన్ బలోపేతానికి సొసైటీని ఆర్థికంగా బలపర్చాలన్నారు. త్వరలో సొసైటీ ద్వారా సబ్సిడీతో కూడిన గృహ ఋణాలు బ్రాహ్మణులకు ఇస్తామన్నారు. వయసుతోను,విద్యార్హతతోను సంబంధం లేకుండా బ్రాహ్మణులకు ఋణాలు ఇస్తున్నామని,వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ నిర్వహిస్తున్న **"బి.మెయిల్ న్యూస్ "**బులిటెన్‌ను యం.డి,చైర్మన్‌లు ఆవిష్కరించారు.బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్లు నాగరాజు,దువ్వూరి సురేష్,యామిజాల సుబ్బారావు.పద్మావతి,డి.వి.శ్యామ్‌రావు ప్రసంగించారు. జనరల్‌మేనేజర్ భవానీశంకర్,వెంకటశాస్త్రి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.జిల్లాల కో ఆర్డినేటర్లు ,బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్లు,వెల్‌ఫేర్ సొసైటీ డైరెక్టర్లు,వాలెంటీర్లు తదితరులు హాజరయ్యారు.



## ఏ.పి.బ్రాహ్మణ వెల్‌ఫేర్ సొసైటి వారు ప్రవేశపెట్టిన పథకాలు:

గాయత్రి విద్యాపథకం-మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికం

భారతీ విద్యాపథకం-విద్యార్థులకు నెలనెలా స్కాలర్‌షిప్

వశిష్టపోటీ పరీక్షల శిక్షణాపథకం-నిరుద్యోగ యువతకు పోటీపరీక్షల్లో శిక్షణ

ద్రోణాచార్యనైపుణ్యాభివృద్ధిపథకం-నిరుద్యోగ యువతకు ఇతర కోర్సులకుశిక్షణ

చాణక్య ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల పథకం-పరిశ్రమల నిర్వహణకు ప్రోత్సాహం

కశ్యప ఆహార,ఆశ్రయ పథకం-వృద్ధులకు భృతి,ఆశ్రమం కర్చుకు భృతి.

గరుడ అంత్యక్రియల సహాయ పథకం-మృతిచెందిన వారికి దహన కర్చుఇవ్వడం

భార్గవ భాగస్వామ్య పథకం-కమ్యునిటీ హాళ్ళనిర్మాణంకు ప్రోత్సాహం.

చంద్రశేఖర పథకం-వేదపండితుని వివాహం చేసుకొనే స్త్రీకి లక్ష అందించే పథకం

శ్రీకృష్ణసుధామ(ఎండోమెంటు పథకం)దాననిధి-ఈపథకంద్వారా విరాళాల సేకరణ

అక్షయబ్రాహ్మణ నిధి పథకం-చిన్నమొత్తాల విరాళాలసేకరణ

బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటి-దీనిద్వారా వివిధ పథకాలు ఉన్నాయి.

**వివరాలకు: 18001023579ని సంప్రదించవచ్చు.**

యఫ్

శాంతి అంటే ముసుగువేసుకున్న యుద్ధం.



# బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

**కార్పొరేషన్ బలోపేతం చేద్దాం-చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు పిలుపు**

**రూ.70కోట్ల వరకు ఆర్థిక సహాయం – వెంకట్ చెంగవెల్లి.**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ఏ.బి.సి)ని మరింత సమర్ధవంతంగా నడిపించేందుకు ప్రముఖులు సహకారమందించాలని ఏ.బి.సి.ఛైర్మన్ ఐ.వైఆర్.కృష్ణారావు కోరారు. ఏ.బి.సి ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా హైదరాబాద్‌లోని మినర్వగోల్డ్ హెూటల్‌లో డిసెంబర్ 18వతేదీన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఏ.పి బ్రాహ్మణ కార్పొరేషన్ పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఈ సంస్ధను మరింత బలోపేతం చేసేందుకు బ్రాహ్మణ సమాజానికి సేవలు అందించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఏ.బి.సిద్వారా గత సంవత్సరం 11,107మందికి 31కోట్లరూపాయల ఆర్థిక సహాయం అందించామని ఏ.బి.సి.మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవెల్లి ఈ సందర్భంగా తెలిపారు. 2016-17సంవత్సరంలో ఇప్పటి వరకు 22వేలమంది 42కోట్లరూపాయల ఆర్థిక సహాయం అందించామని, ఈసంవత్సరం పూర్లయ్యేటప్పటికి మొత్తం 40వేల మందికి 70కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. విద్యార్థులతో పాటు యువతకు స్కిల్ బిల్డింగ్‌లో శిక్షణ ఇస్తున్నామని,చిన్న చిన్న వ్యాపారాలు,పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన వారికి 13,14కోట్ల రూపాయలు ఇస్తున్నామన్నారు. అలాగే 60సం॥ల పైబడిన వారికి గరుడ పథకం క్రింద నెలకు రూ.వెయ్యి రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. బ్రాహ్మణుల్లో నైతిక విలువ పెంపొందించేందుకు సమాజానికి మార్గనిర్ధేశన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని వెంకట్ తెలిపారు. కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఇస్తున్న నిధుల్లో సిబ్బందికి వీలైనంత తక్కువ ఖర్చు జరిగేలా చూస్తున్నామని మొత్తం నిధుల్లో 5శాతం మించకండా చూస్తున్నామని స్పష్టం చేశారు.కార్పొరేషన్ మొత్తానికి డిజిలైట్ చేసామని ,అవినీతి ఏ రూపంలో, ఏ స్థాయిలో లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లాలో 5,6సమావేశాలు నిర్వహించి సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని కార్పొరేషన్ కార్యక్రమాల గురించి వివరిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సహకార పరపతి సొసైటీ (ఏ.బి.సి.సి.సి) ద్వారా 60మందికి 20కోట్ల రూపాయల సహాయం చేసినట్లు వివరించారు. ఏ.బి.సి.సి.సి పనితీరుపట్ల ఏ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సంతృప్తి వ్యక్తపరచడమే కాకుండా ఈ సొసైటీ అన్ని సొసైటీలకు ఆదర్శంగా ఉండగలదని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా ప్రభుత్వ సలహాదారు, వేణుగోపాలాచారి ముఖ్యఅతిథిగా పాల్గొనగా అఖిల భారత సివిల్ సర్వీసు అధికారులు,రిటైర్డ్ అధికారులు,లాయర్లు,ఆర్థిక నిపుణులు, ఐ.టి. నిపుణులు,కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 2017లో ఈరాశులవారికి పట్టిందల్లా బంగారమే!

హిందూ జ్యోతిశాస్త్రం ప్రకారం 2017లో **"తుల,కుంభ,సింహ,మిధున,కన్య,ధనస్సు" రాశులవారికి అనుకూలంగా ఉంటుంది. వృత్తి పరంగానూ,ఆరోగ్యపరంగానూ,వైవాహిక పరంగానూ కలిసివస్తుంది.** అయితే గుడ్డిగా తీసుకున్న నిర్ణయాలు నష్టాలను కలిగించే ప్రమాదం ఉందట. కాబట్టి మంచి వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయి. **"వృశ్చిక,మేష,మీన, కర్కాటక, వృషభ,మకర రాశుల వారికి అంత అనుకూలం కాదు.** కానీ నష్టం ఉండదు. అయితే తీవ్రంగా శ్రమించాలి. అవకాశాలు చేజారిపోవడం,వైద్య పరంగా సమస్యలు ఎదురవుతాయి. ఏడాది చివరి నాటికి స్వాంతన కలుగుతుంది.రోడ్డు ప్రయాణాల్లో ప్రమాదాలు,వైరల్ ఇనెఫెక్షన్లు సోకే అవకాశం ఉంది.

# పుట్టినతేదీ ప్రకారం 2017మీకు ఏ విధంగా ఉండబోతుంది?

న్యూ ఇయర్ అపుడే రానే వచ్చింది. కాలం ఎవరికోసం ఆగదు. కొత్త సంవత్సరం వస్తుందనగానే చాలా మంది ఆ ఏడాదిలో తమకు అంతా మంచే జరగాలని ఆశిస్తారు. ఏ రంగానికి చెందిన వ్యక్తులైనా రాబోయే నూతన ఏడాదిలో తాను అనుకుంది అనుకున్నట్లుగా జరగాలని కోరుకుంటారు. కానీ అందరూ ఆశించినట్టు జరగదుకదా! అయితే 2017లో మనకు ఏ విధంగా ఉంటుందో,ఎలా కలిసివస్తుందో,కలసి రాదో, ఏ రంగంలో రాణిస్తారో..వారి జన్మ తేదీని బట్టి మనం తెలియ జేయబడింది. దీనిపై ఒకసారి లుక్కేద్దామా మరి.

**నెంబర్-1.** ఈ నెంబర్ వారికి అంటే 1,10,19,28 తేదీల్లో జన్మించిన వారికి న్యూమరాలజి ప్రకారం ఈ ఏడాది కొంత కలసి వస్తుందనే చెప్పవచ్చు. వీరు ఈ ఏడాది నాయకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. చిన్ననాటి స్నేహితులు దగ్గరవుతారు. అదే అమ్మాయిలైతే ప్రేమలో పడేందుకు అవకాశం ఉంటుంది. వీరికి కాంప్రమైజింగ్ అంటేనచ్చదు. కానీ జీవిత భాగస్వామి విషయంలో మాత్రం ఆ నిర్ణయాన్ని మార్చుకోవలసి ఉంటుంది.

**నెంబర్-2.** 2,11,20,29 తేదీల్లో పుట్టిన వారు 2017లో మానసికంగా కొంత డిస్టర్బెన్స్ అయ్యేందుకు అవకాశం ఉంటుంది. వీరి మూడ్ ఎల్లప్పుడూ ఒకేలా ఉండదు. మారుతూ ఉంటుంది. వీరు చాలా సెన్సిటివ్‌గా ఉంటారు. ఎమోషనల్‌గా ఎక్కువగా ఫీలయ్యేందుకు అవకాశం ఉంటుంది.

**నెంబర్-3.** 3,12,21,30 తేదీల్లో పుట్టినవారు ఈ ఏడాది లక్ష్యసాధన దిశగా ప్రయాణం చేస్తారు.అందుకుగాను ఎలాంటి అడ్డంకికైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటారు. వీరు ఏ మాత్రం భయపడరు. మనస్సులో ఏదైతే ఉందో దాన్ని నిర్భయంగా ఒయటికే చేసేస్తారు.మనస్సు చెప్పినట్లు ఫాలో అయిపోతారు. అయితే వీరు ప్రేమించే వారి పట్ల కొంచెం జాగ్రత్తగా ఉంటే మంచిది.

**నెంబర్-4.** 4,13,22,31 తేదీల్లో పుట్టిన వారు ఈ ఏడాది చాలా ఉత్సాహంగా ఉంటారు.సరస ప్రియులు కావడంతోనైనా ఇదే ముందుకు సాగిపోతారు.జీవిత భాగస్వామి అంటే వీరికి, ఆలా ఇష్టం. అందుకు వారితో విశ్వాసంగా కూడా ఉంటారు. అయితే వీరు కచ్చితమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగడం వల్ల తమను తామే విశ్లేషించుకోవడం వల్ల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు అవకాశం ఉంటుంది.

**నెంబర్-5.** 5,14,23 తేదీల్లో పుట్టినవారు 2017లో అన్ని విషయాల్లోనూ ఆచి తూచి అడుగేస్తారు. ఏది మంచిదో ఎందులో మంచి జరుగుతుందో చూసి తెలుసుకుని,వాటిలో అడుగుపెడతారు. వీరు చాలా జాలీగా ఉంటారు. జీవిత భాగస్వామి పట్ల ఎంతో నమ్మకం వీరికి ఉంటుంది.

**నెంబర్-6.** 6,15,24వ తేదీల్లో పుట్టిన వారికి ఈ ఏడాది ప్రేమ విషయంలో మంచి ఫలితాలు వస్తాయి. ప్రేమకోసం వీరు చావడానికైనా సిద్దపడతారు. వీరంటే అందరికీ ఇష్టమే ఉంటుంది. జీవితభాగస్వామినైతే వీరు అత్యంత ప్రేమగా చూసుకుంటారు.

**నెంబర్-7.** 7,16,25తేదీల్లో పుట్టిన వారికి 2017లో అంతగా ఏం కలసి రాదు. అయినా వీరు నిరాశ చెందరు. క్రియేటివ్‌గా ఆలోచించే శక్తిని కలిగి ఉండడం వల్ల ముందుకు వెళ్లారు. పర్‌ఫెక్ట్ లైఫ్ పార్టనర్ కావాలని కోరుకుంటారు. అయితే అది అంత తేలిగ్గా సాధ్యం కాదు. ఏదో ఒక లోపం అడ్డు వస్తుంది.

**నెంబర్-8.** 8,17,26 తేదీల్లో పుట్టినవారు 2017లో తమ మాటల విషయంలో కొంత జాగ్రత్త వహించాలి. లేదంటే అనుకోని ఉపద్రవాలు తెచ్చి పెడతాయి. వీరు చాలా ప్రేమతో ఉంటారు. అయితే అనుకోకుండా ప్రేమ,పెళ్లి బంధంలో పడే అవకాశం ఉంటుంది. వీరు తమ జీవిత భాగస్వామి నుంచి చాలా ఓక్స్‌పెక్ట్ చేస్తారు. అయితే అర్థం చేసుకునే వారిని పెళ్లాడితే లైఫ్ బాగుంటుంది.

**నెంబర్-9.** 9,18,27 తేదీల్లో పుట్టిన వారు 2017లో హ్యాపీగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా లైఫ్ పార్ట్‌నర్ విషయంలో అస్సలు నిర్లక్ష్యం పనికి రాదు. వీరు త్వరగా హర్ట్ అయ్యే మనస్తత్వం కలిగి ఉంటారు. త్వరగా ఎమోషనల్ అవుతారు.చిన్న చిన్న విషయాలకు కూడా దిగులు చెందుతారు.

**ఇతరులను అనుకరించేవాడు ఎప్పటికీ గొప్పవారు కాలేరు.**




# ఉపనిషత్కథలు: జగత్తంతా ఈశ్వరమయం

## (ఈశావాస్య మిదగ్ం సర్వమ్)



*గత సంచిక తరువాయి . . .*

**కణ్వ మహర్షి:** గురువర్యా! త్యాగంతో అంటే సర్వసంగ పరిత్యాగం చేసి ధ్యానంలో కూర్చొని ఆత్మను పరమాత్మలో లీనం చేయాలి.అటువంటి సామరధ్యం లేని వారికి మరేదైనా మార్గం ఉందా?

**గురువుగారు:** కణ్వమహర్షి! ఆత్మను పరమాత్మలో లీనం చేయడం అంత సులభమైన విషయం కాదు. నీవు చెప్పిట్టే అటువంటి సామర్థ్యం అందరికీ ఉండదు.జ్ఞాన మార్గాన్ని అనుసరించ డానికి సామర్థ్యం లేనివాళ్ళు ఆనాడు వారు ఉన్న పరిస్థితులకు అణుగుణంగా కర్మలు చేస్తూ,నూరు సంవత్సరాలు మంచిగా జీవించాలని కోరుకోవాలి. ఇదొక్కటే మార్గం.కర్మ చేయడం వలన మనిషి జీవితంలో ఏ ఆటంకాలు,అపకీర్తి రాదు. మహాత్ములు సర్వసంగ పరిత్యాగులు. పరిపక్వమైన జ్ఞానం కలవాళ్ళు ప్రతి వస్తువులోను భగవంతుడ్ని చూడగలరు. అంత వైరాగ్యాన్ని పొందలేనివారు శాస్త్ర పద్ధతిలో పుణ్యకార్యాలు చేస్తూ, భగవంతుడిని చేరే మార్గాన్ని వెతుక్కోవాలి.

వేదాలు,ఉపనిషత్తులు,భగవద్గీత పురాణాలు వంటివి ధర్మబద్ధంగా ఉండే కర్మల్ని తెలియజేస్తున్నాయి. అగ్నిహోత్రం, సంధ్యావందనం,యాగాలు,పూజలు,వ్రతాలు,భజనలు,దానధర్మాలు, పుణ్యకార్యాలు, అతిథిసేవ, భూత సేవ వంటి పవిత్రమైన కర్మలు శాస్త్ర కర్మలు. వీటిని చేస్తూ జ్ఞానమార్గంలో నడిచేవాళ్ళు నూరేళ్ళు ఆనందంగా జీవించి భగవంతుడ్ని చేరగలుగుతారు.

**కణ్వమహర్షి:** శరీరం వదిలిన తర్వాత భగవంతుడిని చేరలేనివారు ఎక్కడికి వెళతారు? అని అడిగారు.

**గురువుగారు:** ఎవరైతే ఆత్మను తెలుసుకోవడానికి ప్రయత్నం చేయరో అటువంటివారు మరణించిన తరువాత కఠిక చీకట్లతో నిండిన లోకాన్ని చేరుకుంటారు. మోక్షానికి ద్వారం మానవజన్మ. లౌకిక వ్యవహారాల్లో మునిగి తినడం,తాగడం,నిద్రపోవడం,భోగాలు అనుభవించడం,పిల్లల్ని కనడం,సంపాదించుకోవడం,దాచుకోవడం వంటి కర్మలతో కాలక్షేపం చేసేవాళ్ళు మానవ జన్మని నిరర్ధకం చేసుకున్నట్లే.

ఆ తర్వాత పొందేవి జలత్వంతో కూడిన జన్మలే. జడుడుకి శరీరం,మనస్సు ఉంటాయే కానీ, బుద్ధి ఉండదు. పూర్వజన్మ కర్మ ఫలాన్ని అనుభవించడమే కాని ఆత్మజ్ఞానాన్ని పొందే అవకాశం ఉండదు. కనుక మానవ జన్మ నెత్తి ఎందుకు వచ్చామో,తెలుసుకుని ఆత్మజ్ఞానం పొంది జన్మని సార్ధకం చేసుకోవాలి.

**మాధ్యందిన మహర్షి:** ఆచార్యా! ఆత్మసాక్షాత్కారం గురించి తెలుసుకోకుండా మరి మానవజన్మను నిర్లక్ష్యం చేసినవాళ్ళు ఆ పాపం నుంచి బయటపడే విధానం ఏమైనా ఉందా?

మహర్షీ! ఆత్మను తెలుసుకొని కూడా ఆత్మానుభూతిని పొందకపోతే, ఆత్మహత్య చేసుకున్నట్టే. శరీరంతో పుణ్యకార్యాలు చేస్తూ, మనస్సుని ప్రశాంతంగా ఉంచుకుని ఆత్మను తెలుసుకోవాలి. ఇపుడు ఆత్మ యొక్క స్వరూప స్వభావం గురించి చెబుతాను- మహర్షీ! ఆ దోషం పోవాలంటే ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోవాలి. ఆత్మ ఒక్కటే చలించకుండా ఉంటుంది. అయినా వేగం ఎక్కువ కనుక ఎక్కడికైనా మనసుకంటే వేగంగా వెళ్లగలదు.పరిగెత్తే వాటన్నిటికన్నా వేగంగా వెళ్లిపోతుంది. కనుక ఇంద్రియాలకు అందదు. ప్రాణులకు సరిపడిన ప్రాణశక్తిని ఆత్మే సమకూరుస్తుంది.

ఆత్మ అంతటా వ్యాపించి ఉంటుంది. అది లేని చోటు లేదు కనుక,కదిలే అవకాశం కూడా లేదు. మనిషి ఎక్కడికైనా వెళ్లాలని అనుకోగానే,ముందు మనస్సు వెళ్లిపోతుంది.దానికంటే ముందు ఆత్మ అక్కడ ఉంటుంది.వెళ్ళాలని అనుకోగానే ఇంద్రియాలతో పనిచేసే శరీరం కంటే మనస్సు కంటే ముందే చేరుకుంటుంది. అందుకే ఆత్మ ఇంద్రియాలకు అందదు.

యాజ్ఞవల్కమహర్షి పరమాత్మ తత్వాన్ని కూడా వివరిస్తున్నారు.శిష్యులారా! ఆత్మ చలించదు-చలిస్తుంది. దూరంగానూ ఉండి- దగ్గరగా కూడా ఉంది.అది విశ్వమంతా వ్యాపించి ఉంది. లోపల ఉంది,బయటా ఉంది. ప్రపంచాన్ని నిర్మించేది, నడిపించేది కూడా పరమాత్మే.ఆత్మ అజ్ఞానులకి దూరంగాను, జ్ఞానులకు దగ్గరగా కనిపిస్తుంది. పరబ్రహ్మం అంతటా ఉన్నాడు అని తెలుసుకో కలిగినవాడు తనలో ఉన్న ఆత్మను కూడా తెలుసుకుంటాడు.

ఎప్పుడూ ధ్యానంలోనే ఉండే సాధకుడు,ఈ లోకంలో జీవిస్తూ.జీవితంలో ఎదురైన సంఘటనల్ని ఏ దృష్టితో చూస్తాడో తన గురువు వివరిస్తున్నాడు-

మహర్షీ! అన్ని జీవుల్లో ఉన్నది,తనలో ఉన్నది ఒకటే ఆత్మ అని తెలుసుకోగలిగినవాడు ఏ వస్తువుని ద్వేషించడు. మోక్షాన్ని కోరుకునేవాడు తనలో అన్ని ప్రాణులు ఉన్నాయని,అన్ని ప్రాణుల్లో తానే ఉన్నానని తెలుసుకుంటాడు.

సమస్త వస్తువుల్లోను,తననే చూసుకోగలిగినవారికి ఇష్టపడని వస్తువు ఉండదు. పరమాత్మ అంతటా ఉన్నాడు. తనలోనూ ఉన్నాడు కనుక,ప్రతి వస్తువులోనూ తను ఉన్నాడు. ఆ విషయం తెలిసినవాడు తనను తాను ద్వేషించడు. ప్రతి

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**13వ పేజీ తరువాయి. . .**



వస్తువులోనూ,ప్రతి విషయంలోనూ పరమాత్మనే చూడ గలిగిన జ్ఞానికి విషయం లేదా వస్తువు నచ్చిందీ, నచ్చలేదన్న భావన ఉండదు. ఆత్మ యొక్క ఏకత్వాన్ని గురించి తెలుసుకో గలిగిన జ్ఞానికి కోరికలు. దు:ఖాలు ఉండవు.

యాజ్ఞవల్క్య మహర్షి ఆత్మ స్వరూపం గురించి, శిష్యుల గురించి తెలియజేస్తున్నాడు.శిష్యులారా! అంతటా వ్యాపించి ఉన్న ఆత్మ గొప్ప తేజస్సు కలిగి ఉంటుంది. దానికి లింగ శరీరం ఉండదు. కనుక శరీరానికి సంబంధించిన బాధలు ఉండవు. స్వయంభూ అంతటా వ్యాపించినవాడు, తాపం,కళంకం అంటని వాడు. ప్రకాశవంతుడు,పరిపూర్ణుడు, స్వశ్చమైనవాడు,అన్నింటినీ చూడగలిగిన వాడు,అన్నీ తెలిసిన వాడైన పరమాత్మ ప్రజసల రక్షణకోసం శాశ్వతంగా ఉండేవారిని నియమించాడు.

యాజ్ఞవల్క మహర్షి ఇపుడు జీవన్ముక్తుల గురించి తెలియ జేస్తున్నారు.ఎవరైతే అవిద్యను మాత్రమే ఉపాసిస్తారో ఆరాధిస్తారో వాళ్ళు అజ్ఞానమనే అంధకారంలోకి వెళ్ళిపోతాడు. ఎవరూ సామాన్య జ్ఞానంతోనే తృప్తిపడతారో,వాళ్ళు అంకంటే ఎక్కువైన అంథకారంలోకి కూరుకొని పోతారు.

**కర్మలు రెండు రకాలు: 1.శాస్త్ర సమ్మతమైనవి. 2.శాస్త్ర విరుద్ధమైనవి.**

శాస్త్రానికి విరుద్ధంగా ఉంటే కర్మలు చేస్తే,మళ్ళీ నీచమైన జన్మలు పొందాలి,పూజలు,దానధర్మాలు,యజ్ఞ యాగాలు వంటి శాస్త్ర సమ్మతమైన పుణ్మకర్మలు చేస్తే మంచి జన్మలు పొంది,భోగాలు అనుభవించవచ్చు. కానీ ఆపుణ్యం కర్చయ్యి పోగానే మళ్ళీ జన్మించాలి.

జ్ఞాన మార్గంలో ప్రయాణించేవాడు తనే గొప్ప పండితుడ్ని ,శాస్త్రాలన్నీ తనకే తెలుసునని,తనతో సమానమైన పాండిత్యము కలవాడు మరొకడు లేడని గర్వపడే ఆస్కారం ఉంది. ఈ అహంకారమే అతణ్ణి అంధకారంలోకి నెట్టుతుంది. కర్మ మార్గంలో వెళ్ళేవాళ్ళు అంతకంటే ఎక్కువ చీకటిలోకి ప్రవేశిస్తారు. అయితే పై రెండు మార్గాలూ ప్రయోజనములు కావా?

విద్య వలన ఒక ఫలితం,అవిద్య వలన ఒక ఫలితం కలుగుతుంది.కేవలం జ్ఞాన మార్గంలో వెళితే ఆత్మ జ్ఞానాన్ని గురించి శాస్త్రోల్లో ఏం చెప్పారో తెలుసుకోవచ్చు. దాని వల్ల పదాల అర్ధాన్ని తెలుసుకోవడమే కాని ఆత్మానుభూతిని పొంద లేరు.

కర్మ మార్గాన్ని అనుసరిస్తే బుద్ధి సూక్ష్మత దానివల్ల జ్ఞానాన్ని తెలుసుకునే అర్హత కలుగుతుంది కాని,ఆత్మానుభూతి పొందగలిగేంత జ్ఞానం కలగదు. యజ్ఞతత్వాన్ని గురించి తెలుసుకోవడం వల్ల ఒక ఫలితం,యజ్ఞకర్మను ఆచరించడం వల్ల వేరొక ఫలితం కలుగుతుంది.రెండూ ఒకసారే పొందాలంటే ఏం చెయ్యాలి?

అవిద్యను గురించి తెలుసుకోవడం వలన మృత్యువుని జయించగలుగుతాడు. విద్య నేర్చుకోడం వల్ల అమరత్వాన్ని పొందుతాడు.నేర్చుకోవడం అంటే తెలుసుకుని అనుభవంలోకి తెచ్చుకోవడం. విద్య అంటే ఉపాసన, అవిద్య అంటే యజ్ఞయాగాదులు లేదా అగ్ని హోత్రానికి సంబంధించిన కర్మలు చెయ్యడం,విద్య,అవిద్య రెండింటి గురించి తెలుసుకుని ఆచరించేవాడు. మృత్యువుని దాటి అమరత్వాన్ని పొందుతాడు. కేవలం జ్ఞానమార్గాన్ని లేదా కేవలం కర్మమార్గాన్ని అనుష్ఠిస్తే అనుకున్న ప్రయోజనం కలుగదు.

ఇది కూడా నేను స్వయంగా చెప్తున్నది కాదు.ఆత్మజ్ఞాన సంపన్నులైన,బుద్ధిమంతులైన బ్రహ్మనిష్ఠులైన కరుణ స్వభావం కలిగిన పెద్దలు మాకు బోధించారు అని యాజ్ఞవల్కమహర్షి శిష్యులకు ఉపదేశం చేస్తూ పూర్తి ప్రయోజనం కలగడానికి ఏమి చేయాలో వివరిస్తున్నారు.

ప్రకృతిని ఆరాధించేవాళ్ళు కటిక చీకటిలోకి ప్రవేశిస్తారు. హిరణ్యగర్భుణ్యే ఆరాధించేవారు అంతకంటే ఎక్కువ చీకటిలోకి ప్రవేశిస్తారు. భగవంతుడ్ని ఉపాశించడం వల్ల ఒక ఫలితం.ప్రకృతిని ఉపాశించడం వల్ల ఒక ఫలితం కలుగుతుందని ప్రజ్ఞావంతులు చెప్పారు.కేవలం జ్ఞానయోగంవల్ల భగవద్జ్ఞానం ఎలా చేయాలో నిరాకారుడైన పరమాత్మ యొక్క తత్వం శాస్త్రాల్లో ఏవిధంగా చెప్పారో ధ్యానానికి అనుకూల పరిస్థితులు ఏమిటో తెలుస్తాయి. అందువల్ల మనస్సుకు ఏకాగ్రత కలుగదు. కేవలం భక్తిమార్గాన్ని అనుసరిస్తే పరమాత్మయొక్క రూపం గుణాలమీద కొంత ఏకాగ్రత కలుగుతుంది కానీ,పరమాత్మను దర్శించగల భక్తిగానీ,మోక్షం గానీ కలుగదు.

ప్రకృతిని,పరమాత్ముని కలిపి తెలుసుకున్నవాడు పరమాత్మ ద్వారా మృత్యువుని జయించి,ప్రకృతిమీద భక్తి ద్వారా అమరత్వాన్ని పొందుతాడు.భక్తిమార్గంలో భగవంతుని రూపం మీద మనసు నిలిపి ఆయన గుణాల్ని ప్రేమతో,భక్తితో,తన్మయత్వంతో తలచుకుంటూ వింటున్నది,చూస్తున్నదీ భగవంతుడి గొప్పతనమే అనుకుంటూ తింటున్న దాన్ని భగవంతుడు ఇచ్చిన ప్రసాదంగా భావిస్తూ,ప్రపంచ విషయాలమీద ఆశక్తిని వదిలేస్తే భగవంతునిమీద ఏకాగ్రత కుదుర్తుంది.అటువంటి ఏకాగ్రతతో భగవంతుడిని ధ్యానిస్తే మనస్సు ఆత్మానుభూతిని, ఆత్మసాక్షాత్కారాన్ని,అమరత్వాన్ని పొందుతుంది.

గురువు యజ్ఞవల్కమహర్షి శిష్యులకు చెబుతూ శిష్యులతో కలిసి సూర్యుని ఈ విధంగా ప్రార్ధించారు. నీలో ఉన్న సత్యానికి

మిగతాప్రక్క పేజీలో . . .

14వ పేజీ తరువాయి...

ఉన్న ద్వారాన్ని మెరుస్తూ ఉన్న నీ బంగారు బింబం మూతగా కప్పిఉంచింది.సూర్యదేవా! సత్యనిష్టుడనైన నేను ఆ సత్యాన్ని చూడ్డానికి వీలుగా ఉండేటట్టు ఆ మూతను పక్కకు తీయి.

యాజ్ఞవల్క్యమహర్షి, కణ్వమహర్షి, పరమాత్మ తనపైన ఉన్న బంగారు పాత్రను ఇయ్యగానే జీవుడు జీవ భావాన్ని వదిలి కళ్ళతో చూడలేని, మనసుతో ఆలోచించలేని బుద్ధితో విచారణకు అందని అద్భుతమైన దృశ్యాన్ని ఆత్మతో చూస్తాడు. అంటే మంచి కర్మలు చేసిన ఉపాశకుడు మరణ సమయములో ఇలా ప్రార్ధిస్తున్నాడని ఉపనిషత్తు చెబుతుంది విను అన్నాడు.

ఓ సూర్యుడా! ప్రజాపతి పుత్రుడా! స్వర్గవీధిలో ఒంటరి బాటసారీ! సర్వపోషకా! సర్వనియంత! నీ కిరణా లను తొలగించి, నీ కాంతిని ఉపసంహరించుకో.నీ అను గ్రహం ఉంటే అందమైన,పవిత్రమైన నీ రూపాన్ని నేను చూడగలను. నిజంగా నీలో ఉండే ఆ పురుషుడను నేనే అని తెలుసుకున్నాను.


ఇప్పటివరకు తాను జీవుడని,పరమాత్ముని దర్శిం చాలని ఆరాధించి సాధనలు చేసి సమాధినిష్టలో నిర్వికల్ప స్థితిలో నిలిచాడు. అతనిలో వున్న జీవభావం తొలగి పో యింది. ఇపుడు సాధనచేసే జీవుడు,సాధన సాధ్య వస్తువైన పరమాత్మ ఒక్కటై పోయారు.జీవుడు,ఈశ్వరుడు,పరమాత్మ ఒక్కటిగా అయ్యి,శుద్ధచైతన్యం మాత్రమే మిగిలింది.దాని వలన ఇప్పటివరకు సాధన చేసిన జీవుడిలో జీవవభావం పోయి **"అహంబ్రహ్మాస్మి"**అనే అనుభవం కలిగి పరమాత్మగా మిగిలిపోయాడు. ఇపుడు ఆ జీవుడికి జీవభావం లేదు.కనుక ఈ ప్రపంచంతో సంబంధంలేదు.

శిష్యులారా! జీవుడికి జీవభావం లేదు. మనోబుద్ధు లు లేవు.కర్మఫల వాసనలు లేవు.కనుక మళ్ళీ జన్మలేదు. దీన్నే జన్మరాహిత్యం అంటారు. ఈ జీవన్ముక్తుడు దేహం వదిలాక దేహం లేనివాడవుతాడు.జీవన్ముక్తిని పొందినవాడు శరీరాన్ని ఏ విధంగా వదలుతాడో తెలియచెబుతాను.

నా ప్రాణవాయువు సర్వవ్యాపి శాశ్వతము అయిన ప్రాణము నందు లీనమగుగాక! ఈ శరీరము బూడిదగు గాక! ఓ మనసా గుర్తుకు తెచ్చుకో! నీ పూర్వజన్మ కర్మలను గుర్తుకు తెచ్చుకో అని ప్రార్థిస్తారు.

సాధనలన్నీ పూర్తిచేసినాత్మసాక్షాత్కారంతో యోగ సిద్ధిని పొందిన జీవన్ముక్తుడు మరణించే సమయంలో ఆర్తితో చేసిన ప్రార్ధనే ఇది. ఓ అగ్నిదేవా! మేము చేసిన కర్మల ఫలితాన్ని అనుభవించడానికి మమల్ని మంచి మార్గంలో నడిపించు.మేము చేసిన కర్మలన్నీ నీకు తెలుసు. ఓ దేవా! మాలో ఉన్న పాపాలన్నీ తొలగించు. నీకు మళ్ళీ మళ్ళీ నమస్కరిస్తున్నాం.

ఈ ప్రార్ధన యజ్ఞాలలో ఆహుతులను దేవతలకు చేర్చే మధ్యవర్తి అయిన అగ్నిదేవునికి కాదు.ఇక్కడ అగ్ని అంటే అక్కడ **"అగ్రంనయతి ఇది అగ్ని"** అగ్రం అంటే అగ్ర స్థితికి,నయతి- అంటే చేర్చేది అని అర్థం. అగ్ని అంటే పరమాత్మ యొక్క కనపడే స్వరూపంగా గురుశిష్యులు ఇద్దరూ అగ్నిని ప్రార్ధిస్తారు. ముని లారా!ఈ మంత్రంతో ఉపాశకుడు తను తిరిగి దు:ఖాలతో కూడు కున్న ఈ ప్రపంచంలోకి రాకుండా ఉండడం కోసం అగ్ని దేవు డిని ప్రార్ధించాడు అని చెప్పి ఉపనిషత్తుని పూర్తిచేశాడు యాజ్ఞ వల్క్య మహర్షి.




## వివాహం ఆలశ్యమౌతుందా? 8మంగళవారాలు ఇలా చేయండి...

సరైన సమయంలో వివాహం జరగాలని అందరూ కోరుకుంటారు. కానీ కొన్ని అవాంతరాల వల్ల కొందరికి పెళ్ళి ఆలశ్యం అవుతుంది. అటువంటివారు తన వివాహం వెంటనే జరిగిపోవాలని మొక్కుతుండడం చూస్తూనే ఉంటాం.త్వరగా పెళ్ళికోసం హనుమంతుడిని క్రింద చెప్పిన విధంగా పూజిస్తే మంచి ఫలితం ఉంటుంది.ఇంతకు ఏమి చేయాలంటే . . . ఎనిమిది మంగళవారాలు హనుమాన్ ఆలయంలో స్వామివారికి 108 తమలపాకులతో అర్చన జరిపించడం వల్ల పెళ్ళి కుదుర్తుంది.శనిగ్రహ దోషం వల్ల వివాహం ఆలశ్యం అవుతుంటే తమలపాకుల్లో తేనె పోసి నల్లచీమలకు ఆహారంగా ఉంచితే ఆ దోషం నశించిపోతుంది. ఏదో ఒక కారణం వల్ల వివాహం ఆలశ్యం అవుతుంటే ఈ క్రింది మంత్రమును ప్రతి రోజూ 108సార్లు పారాయణం చేయాలి.

*శ్లో ॥ దేవేంద్రాణి నమస్తుభ్యం దేవేంద్ర ప్రియభాషిణి,*
*సర్వసౌభాగ్య కార్యేషు సర్వ సౌభాగ్యదాయిని॥*

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

# ప్రధాని మోడీకి,కాంగ్రెస్ నాయకురాలు సోనియాకు ఆలయాలు!!





భక్తిపరులు,ధనవంతులు అయిన కొందరు భక్తులు తమ తమ ఇష్ట దేవుళ్ళకు గుళ్ళు కట్టడం మామూలే. మొక్కుకున్నామనో లేదంటే మొక్కు తీరిందనో చెప్పి చాలా మంది దేవుళ్ళ,దేవతల ఆలయాలు కట్టిస్తుంటారు. అనంతరం ఆయా గుళ్ళలో పూజలు కూడా నిర్వహిస్తుంటారు. అయితే దేవుళ్ల,దేవతలకు గుళ్ళు, గోపురాలు కట్టించడం ఎక్కడైనా జరిగే సర్వసాధారణమైన విషయం. కానీ. . కొందరు ఏం చేస్తున్నారంటే తమ అభిమాన రాజకీయ నాయకులకు కూడా ఆలయాలు కడుతున్నారు. అభిమానం కాస్తా భక్తిగా మారడంతో వారు తమ నేతలకు గుళ్ళు కడుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు గుళ్ళుకట్టి అంతటితో ఆగడం లేదు. వాటిలో నిత్య పూజలు జరిగేలా చూస్తున్నారు.

మన ప్రధాని మోడీకి దేశవ్యాప్తంగా ఎందరు అభిమానులు ఉన్నారో అందరికి తెలిసిందే. మరి ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లోనైతే ఆయనకు వీరాభిమానులు ఉన్నారు. అలాంటి వారిలో 350మంది ఒక గ్రూపుగాచేరి రూ. 1.65లక్షలను జమ చేసి ప్రధాని మోడీ విగ్రహాన్ని చేయించారు. అనంతరం వారే ఓ గుడి కట్టి అందులో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ శివారు ప్రాంతంలో మోడీ గుడి ఉంది. అయితే గుడి కట్టకముందు ఆయన్ను అక్కడ చిత్రపటం రూపంలో పూజించేవారు. అనంతరం గుడి కట్టిన తరువాత నిత్యం ఆ విగ్రహానికి అభిషేకాలు,పూజలు చేస్తూ మోడీని కొలుస్తున్నారు. ఈ క్రమంలో ఈ విషయం మోడీకి కూడా తెలిసింది. అయితే అలా తనకు గుడి కట్టి పూజించడం నచ్చదని చెప్పడంతో ఆ గుడిని తీసేశారు.

ఏఐసిసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకైతే అప్పట్లో రెండు గుళ్ళు కట్టించారు. ఒకటి మాజీ మంత్రి శంకర్రావు కట్టించారు. అందుకు ఆయన కృష్ణాజిల్లా దాకా వెళ్ళి తెలంగాణ తల్లి రూపంలో సోనియా విగ్రహాన్ని చేయించి దాన్ని కరీంనగర్‌లో ప్రతిష్ఠించారు. ఇంకో విగ్రహాన్ని కూడా కరీంనగర్‌లోనే స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కట్టించారు. మరి అవి ఇప్పుడు అవి ఏమయ్యాయో, ఉన్నాయో కూడా తెలియదు. ఏది ఏమైనా అభిమానం భక్తిగా మారితే దానికి పరాకాష్ట ఇలాగే ఉంటుంది కదా! అది రాజకీయ నాయకులు కావచ్చు. సినిమా యాక్టర్లు కావచ్చు. ఇంకెవరైనా కావచ్చు. అభిమానులు తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఉండదు కదా అన్నట్లు ఇంకో విషయం. . .మొన్నీమధ్య మృతి చెందిన దివంగత నేత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితకు కూడా ఆమె అభిమానులు గుడి కట్టినట్లు తెలిసింది. అయితే అది ఈ మధ్య కట్టింది కాదు. ఆమె బ్రతికి ఉన్నప్పుడే గత ఏడాది మార్చిలో కట్టారు. ఆ గుడికి **"అమ్మ ఆలయం"**అని పేరు పెట్టారు. తమిళనాడులోని వెల్లూరులో ఈ గుడి ఉంది. ఈ గుడి నిర్మాణానికి రూ. 50లక్షల వరకు ఖర్చయ్యిందని సమా చారం.

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:..........................................................................

ఊరు:..........................................................................

మీప్రశ్న:.....................................................................

..................................................................................

..................................................................................

పంపినవారి సంతకము.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**


వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం






# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*



**పి**మ్మట జీవుని ,మనోభివేశములవలన నానా విధ కర్మలు ఆచరించు చుండును. ఆ కర్మలు జపధ్యా నాదుల శుక్లకమని, హింసాయుత యజ్ఞాదులలో హిత మని మద్యపానాది అభిచార హమాది కర్మలను కష్ణములని మూడు విధముల నున్నవి. ఈ కర్మలను వశీభూతుడై ప్రళయ పర్యంతమూ, జనన మరణ చక్రములలో పడియుండును.


మరల ప్రళయ కాలములో లయమైననూ కర్తృత్వభోక్తృత్వము లందలి అభినివేశముచే పూర్వపు వాసనల కర్మలు కలిగి అవాద్యా వశమైన స్థితి యందుండును.ఘటి యంత్రము (చక్రము యొక్క అరనందు ,నీటిని నింపుచూ, అలా ప్రతి అరనంవును నీటిని నింపుకుని క్రింది అరకు దిగుచూ భువిని నింపుచూ మరల పై అరనుంచి నీటిని సేకరించి విధముగు యంత్రము) తిరిగి మరల మరల జన్మలు యెత్తుచునే ఉండును. ఏదేని సత్పురుషుల సాంగత్యము పొందకలిగిననూ, కదలు వినుటయందు ఆసక్తులై అత్యంత శ్రద్ధ వహించుదురు.అతి సులభముగా వారికి సచ్చిదానంద స్వరూప జ్ఞానము లభించును. ఆయా ఆచార్యుల అనుగ్రహముననూ స్వయమగు అనుభవము చేతనూ ,ఆత్మ సచ్చిదానంద స్వరూపమని ,అద్వితీయమని ,దేహ స్వభావమగు ప్రాణ అహంకార మమకార ముల కన్నా వేఱయని గ్రహించి,క్షణములో సంసార విముక్తుల గుదురు.నేను సత్యమునే వచించితిని. ఇటుల నేతెలిపినది ఎవరు ధారణ మననములు చేయుదురో, వారికి సంసార దు:ఖములు అంటవు. నీవు నిర్మలమైన మనసు కలిగి దానినంతయు బాగుగ మననము చేయుము. ఏదు:ఖములూ నిన్నంటవు. బంధముల నుండి విముక్తి వయ్యేదవు. తారా శోభనీ నీవు పూర్వజన్మలో నా భక్తురాలవు. అందువలననే నీ విమోచనమునకు నా రూపమును దర్శించితివి. నా దివ్యమంగళ స్వరూపము ధ్యానించుచు, నేను చెప్పిన దివ్య వాక్కులు మననను చేయుచు, ప్రారబ్ధ కర్మ ప్రభావ పతితవైననూ, కర్మాచరణము కాంచిన నిన్నేఫలమూ అంటదు.

రాముని పై మాటలన్నియూ తార ఆలకించి, దేహభిజనిత మైన శోకమును విడిచి, రఘురామునికి నమస్కరించి, ఆత్మానుభవ సంతుష్టురాలై విగత కల్మషయైనది. రాముడు తారకు చెప్పినదంత యూ సుగ్రీవుడు ఆలకించి, తన అజ్ఞానమును తొలగించుకొనెను. స్వస్థచిత్తుడైన సుగ్రీవుణ్ణి చూచి రామచంద్రుడు సుగ్రీవా నీ యన్న వాలి పుత్రుడగు అంగదునిచే అంత్యక్రియలను యధావిధిగా జరిపించుము. బలిష్టులగు వానర వీరులచే పుష్పమయ వాహనము వాలి దేహము నుంచి, సర్వరాజ లాంఛన ములతో , భేరీ ఢంకార ఘోషముల నడుమ బ్రాహ్మణ మంత్రి,సేనాధిపతి, పౌరులతో,తారా అంగదులతో కూడి యధాశాస్త్రాను సారము అంత్యక్రియలు జరిపి ,స్నానా దులు చేయమని చెప్పగా, సుగ్రీవుడనట్లే ఒనరించి, రాముని సమీపించి, పాదములకు ప్రణమిల్లి రామ చంద్రా ఈ వానర సామ్రాజ్యమును శాసింపుము. రఘువరా అని వినయంబున పలుకంగనే నీవే నేననుట సందియము లేదు. నా ఆజ్ఞగా నీవు కిష్కిందకు పోయి సామ్రాజ్యా భిషేకుడవు కమ్ము. మిత్రమా నేను ఈ వనవాస కాలము పదు నాల్గేండ్లు ముగియు వరకూ నగరమునూ ప్రవేశించను. నా సోదరుడగు లక్ష్మణుడు నీవెంట రాగలడు. అంగదుణ్ణి సాదరముగ యువరాజ్య పట్టాభిషేకము చేయుము, నేను ఈ సమీపమునున్న పర్వత శిఖరాగ్రపై వర్షాకాలము ముగియు వరకూ నివసించెదను. నీవీ వర్షాకాలాంతము వరకూ సుఖలోలుడై సుఖము ననుభవించుచు సీతాన్వేషణమునకు ప్రయత్నం చేయుదువు గాక అనగా సుగ్రీవుడు రాముని పాదములకు తిరిగి ప్రణమిల్లి ప్రభూ నీవెట్లు ఆనతి నొసగుదువో అట్టే చేయుదును. అనుచూ లక్ష్మణ సహితుడై, కిష్కిందా నగరమునకు వెడలెను. లక్ష్మణుడు సుగ్రీవుణ్ణి రాజ్యాభిషిక్తుణ్ణి కావించి, సుగ్రీవునిచే సత్కరింపబడి తిరిగి చేరి ,అందు శుద్ధ స్ఫటికములా దీప్తినొందుచున్న ఒకగుహను ,ఎండ, వాన గాలుల బాధలు లేనిది, రుచ్యమగు కందమూల పుష్ప సంపన్నమూ,స్వచ్ఛమైన సజల సరోవరమూ ,పక్షి గణ కుహు కుహూ రవములతో కూడియున్న కొండ గుహన నివాసముండ సాగెను.

ఆ గుహన రామలక్ష్మణు లిరువురూ వసించుచూ చుట్టు ప్రక్కల గల సుందర మనోజ్ఞ ప్రదేశమును సంచరించుచు,అందలి ప్రదేశ నందు మేఘములు మందముగా కదలుచూ,రజిత తీగల వలె మెరుపులు మెరియుచూ,బంగారం అంబారీలో ఘీంకార ఏనుగుల గుంపు వలె కల మేఘములను జూచెను. మృగపక్షి కలవరముతో అటునిటు పరుగిడుచు వయ్యారి వనప్రకృతిని గనుచున్న సమయమున-లక్ష్మణుడు సందర్భము చూచుకుని దేవా! నీవింతకుముందు సలహాలిచ్చిన మాటలు కారణంగా అవిద్యా సంభూతమగు సంశయము తొలగిపోయినది. కానీ

మిగతా ప్రక్కపేజీలో . . .

## 17వ పేజీ తరువాయి భాగం . . . . .



ప్రభూ! యోగులు ఈ సంసార క్రియా మార్గములో నిన్నెటుల ఆరాధించెదరు. నారదుడు,వ్యాసుడు,చతుర్ముఖ బ్రహ్మ అందరు యోగులూ ముక్తి సాధన మిదేయని చెప్పుదురు. ప్రభూ! బ్రాహ్మణ, క్షత్రియాది సకల వర్ణముల వారు, మోక్షము పొందు సాధనమిదే! స్త్రీ,శూద్రులు సహితమూ ఇదియే ముక్తికి సులభోపాయమని చెప్పుదురు. రామా! నేనే నీ భక్తుడను, అంతకుమించి అనురాగ ఆదరములు కల సోదరుడను. ఈ విషయమును వివరముగ వేడుచున్నాను.

లక్ష్మణా! నా పూజా విధానము 'ఇది' యని ఏమియునూ లేదు. మనుషుడు తన కులాచారము,గహ్యోక్తముగ అనుసరించుచు, ద్విజత్వము నొంది,గురువు నుంచి నా మంత్రమును ఉపదేశముగా పొంది,ఆయన చెప్పినట్లు సభక్తి యుక్తుడై,బుద్ధిశాలియై, హృదయమునందు గానీ అగ్ని యందు గానీ,ప్రతిమముల యందుగానీ,సూర్యుని యందు గానీ,నన్నే భావించుచు,ఆరాధించవలెను.సాలగ్రామ శిల యందైననూ నన్ను భావించి ఉపోసించ వచ్చును. సాధకుడు ఉదయమున తొలిగా దేహమును శుభ్రపరచుకొనుటకు శిర:స్నానము చేసి తీరవలెను. తదుపరి విధి పూర్వకముగ ధీమంతుల సంధ్యాది కర్మలను విధిగా ఆచరించవలెను. బుద్ధిమంతుడు సిద్ధిపొందుటకు మొదట సంకల్పము చేయవలెను. తరువాత బోధకుని (గురువును) నా ప్రతి రూపముగా భావించి,భక్తితో పూజించ వలెను. శిలారూపమైన నా మూర్తికి స్నానమునూ,ప్రకృతీపరంగా లభించు గంధపుష్పాదులతో నన్ను పూజించిన సిద్ధి పొందెదరు. మానవుడు నిర్మల హృదయుడై, మాయా ప్రభావమును పడక,గురూపదిష్టముగ నియమ నిబద్ధుడై నన్ను పూజించవలెను. ప్రతిమాదులకు చేయు అలంకారము నాకత్యం ప్రియమగును.అగ్నిని పూజించునపుడు ఆహుతులు ద్వారా చేయ వలెను.సూర్య వేదికను నిర్మించి అందతని చిత్రమును గీచి పూజించవలెను. భక్తుడు ఫలము పుష్పము తోయము అన్నట్టు జలముతో పూజించిననూ ప్రీతి చెందోదను. ఇంకనూ భక్ష్యభోజ్యాదులు,గంధపుష్పాదులతో అర్పించిన వేరుగ చెప్పవలయునా? అన్ని రకముల పూజా ద్రవ్యములను సేకరించుకుని నా ఆరాధన ఆరంభింప వలయును.

ఇహ పూజా విధానమందువా-దర్భలుగానీ,మృగ చర్మము గానీ,వస్త్రముగానీ పరచుకొని ఆశనము ఏర్పాటు చేసుకోవలెను. భగవంతుని ఎదురుగా కూర్చొండి పరిశుద్ధమగు అంతరాత్మకా న్యాసము కేశవాది 24వ్యాసములతో తత్వన్యాసము చేయవలెను.ప్రతిమ పూజ యందు కూడా పరాకుమాని అలసత్వము వీడి తొలుత వచించిన విధముగా పూజయొనరించవలెను. తనకు ముందు యెడమ వైపున కలశము,కుడివైపున పుష్పాది పూజాద్రవ్యములను అర్ఘ్యపాద్య ఆచమన మధుపర్కములకు విడి విడిగా నాలుగు పాత్రలు ఉంచవలెను. సూర్యసమభాసనమగు నా తలను హృదయంలో ధ్యానింపవలెను.

తన శరీరము ఆ కళచేత పరివ్యాప్తమైనట్లు భావించుచూ, ధ్యానము చేయవలెను.ప్రతిమాదుల యందు అదే కళను ఆవాహనం చేయవలెనునిశ్చల చిత్తముతో పాద్యము, అర్ఘ్యము ఆచమనీయము మున్నగునవి స్నాన,వస్త్ర విభూషణాదులతోనూ,అది కానప్పుడు యధా శక్తిగా ఇతర ఉపచారములతోను పూజించవచ్చును. శ్రీమంతు లైనవారు కర్పూర,కుంకుమ, అగరుగంధములతో,శుభప్రదమగు పరిమళ పుష్పములతో మంత్ర యుక్తమగు అర్చన చేయవలెను. ఆశ్రమశాస్త్ర మందు ప్రతిపాదితమైన దశావవర్ణ పూజను దూపదీప నీరాజనము లతో, నైవేద్య ములతో అర్చించవలెను. ఆగమమును బాగుగా నెరింగిన సాధకుడు అగశ్యమహర్షి చెప్పిన విధముగా అగ్నిగుండం నిర్మించి, గురూపదేశమగు మూలమంత్రముతో గానీ,పురుష సూక్తముతో గానీ హోమము చేయవలెను.అగ్ని ఉపాశకుడైన ధీమంతుడు అగ్నియందు హవిస్సును సమర్పించవలెను.అగ్ని మధ్యస్థుడగు దివ్యాభరణ భూషితుడైన పరమాత్మను సదా ధ్యానించ వలెను. మౌనందాల్చి నన్ను స్మరించుచూ జపించవలయును.ఇలాచేయుచూ, దేవా! ఘోర సంసారమునుండి నన్ను ఉద్ధరించుము అంటూ ప్రణమిల్లవలెను.ఈ పైవిధముగా పూజించినవాడు నా అనుగ్రహము చేత ఐహిక,ఆముష్మిక,లోకముల సుఖసిద్ధిని మను జుడు పొందగలడు.ఇవ్విధముగా రాముడు అత్యుత్తమగు క్రియా, యోగ పూజావిధానాలు గురించి లక్ష్మణుడికి కడు చక్కగా వివరించి పిదప,తన మాయాప్రభావితుడై సాధారణ మానవుని వలె హా!సీతా! అనుచూ ఏమాత్రము నిదుర ఎరుంగని వాడాయెను.

ఈ సమయమునందే హనుమంతుడు శుగ్రీవుని ఏకాంతమున కలసి రాజా! అత్యంతోత్తమగు బహు ఉపకారము రాముని వలె పొందితివి. బహుశా ఈవిషయము ఆనందమున తేరుకున్న మీకు గుర్తున్నట్లు లేదు. త్రిలోకములందు ధీరునిగా గణింపబడిన వాలిని హతమార్చి సువిశాలమగు కిష్కింధ సామ్రాజ్యమునకు నిన్ను రాజ్యాభిషిక్తుడ్ని చేసి యున్నాడు.అతి తోజో పరాక్రమ శాలి యగు రాముడు తన తమ్ముడైన లక్ష్మణునితో పర్వతాగ్రమమున నిలిచి ఉన్నాడు. జరుగవలసిన కార్యము కోసం నీ రాక కోసం నిరీక్షిస్తున్న వాని వలె కన్పడుచున్నాడు. నీవు మాత్రము వానర బుద్ధితో స్త్రీ భోగాలసత్వముతో ముందు వెనుకలు గ్రహించుచున్నట్టులేదు. సీతాన్వేషణము చేయుదునని ప్రతిన పట్టిన నీవు ఏ ప్రయత్నం చేయుచున్నట్లు లేదు. జాగ్రత్త సుమా! వాలి వలె నీవు కూడా రామునిచే చంపబడెదవు అని హనుమంతుడు సానునయముగా హెచ్చరించెను.

**మిగతా వచ్చేనెలలో . . .**

## జనవరి నుండి డిసెంబర్... ఏనెలలో పుట్టినవారు ఏ రత్నం ధరిస్తే మంచి జరుగుతుంది.

జ్యోతిష్యశాస్త్రం ఉపశాస్త్రాల్లో రత్నశాస్త్రం ఒకటి. నెలను బట్టి నవరత్నాల్లో ఏ రత్నం ధరిస్తే శుభం చూకూరుతుందో తెలుసుకొని వాటిని ఉంగరంలో కలిపి ధరించడం ద్వారా మనలో ఓ పాజిటివ్ శక్తి ఉద్భవిస్తుంది. మన ఆత్మస్థైర్యానికి ఈ నవ రాత్నల్లో మనకు సెట్ అయ్యే రత్నంతోడై మన పనులను దిగ్విజయం అవడానికి ప్రేరేపిస్తాయట.ఏ నెలలో పుట్టినవారు ఏ రత్నం ధరించాలో తెలుసుకునే ముందు ఓసారి నవరత్నాల చరిత్ర,సైన్స్‌ల గురించి కొంత తెలుసుకుందాం.

**పురాణం ప్రకారం. . .**

పూర్వం విష్ణుమూర్తి చేతిలో బాల రాక్షసి సంహారం జరిగింది.అప్పుడామె శరీరం నుంచి రకరకాల రంగుల్లో మెరుస్తూ తొమ్మిది ముక్కలు దేవతామూర్తుల మీద పడ్డాయి. ఆ రంగు దేవతలకు వచ్చింది. అలా ఆ రంగు పొందిన దేవతలే నవగ్రహాల రత్నాలనే నవరత్నాలు అంటారని పురాణ విషయం. పురాతనకాలంలో రత్నాలను వైద్యం కోసం వాడే వారిని గరుడపురాణంలో ఉంది. క్రీస్తుపూర్వం 2800సంవత్సరాల క్రితం మెసపుటోనియా ప్రజలు రంగు రత్నాలను వాడినట్లు ఆధారాలున్నాయి. అలాగే ఈజిప్టియన్స్,క్రీగ్‌లు,గ్రీక్‌లు వీటిని ధరించేవారు.

**సైన్స్‌ప్రకారం . . .**

ఉంగరానకి ఉండే రాళ్లు వెదజల్లే కాంతి చేతి వేలి నరానికి సంబంధం ఉంటుంది. ఆ నరాలు మన శరీరంలోని కొన్ని ముఖ్యమైన భాగాలకు అనుసంధానం చేసి ఉంటాయి. వాటికి రాళ్లను ధరించడం వల్ల వాటి నుంచి వెలువడిన కిరణాలు నరాల గుండా ప్రవహించి ముఖ్యమైన వ్యవస్థలో ఏమైనా లోపాలుంటే సవరిస్తాయి. అంటే ఈ పద్ధతి అంతా ఒక రేడియేషన్‌లా జరుగుతుంది అనేది కొందరి భావన.

***ఏ నెలలో పుట్టిన వారు ఏ రత్నం ధరించాలి***

**జనవరి-గార్నెట్,ఫిబ్రవరి-ఎమితెస్ట్,మార్చి-ఎక్యుమెరైన్,ఏప్రిల్-వైఢ్యూర్యం,మే-పచ్చ,జూన్-ముత్యం,జులై-కెంపు,ఆగస్ట్-నక్షత్ర నీలం సెప్టెంబర్-ఇంద్రనీలం,అక్టోబర్-చంద్రకాంతమణి,నవంబర్-పుష్యరాగం,డిసెంబర్-పచ్చ.**

## ఆంజనేయస్వామి తోకకు వెన్న రాసి పూజిస్తారు ఎందుకో తెలుసా?



రామాయణంలో రావణుడిచేత అపహరింపబడిన సీత జాడ కనుగొనేందుకురాముడు హనుమంతుడ్ని పంపుతాడు కదా! దీని గురించి చాలామందికి తెలుసు. అయితే సీత అన్వేషణలో భాగంగా లంకకు వెళ్ళిన హనుమంతుడు ఆమెను కనుగొన్నాక లంకలో చాలా అల్లరి చేస్తాడు. దీంతో లంకలో ఉండే రాక్షసులు హనుమంతుని తోకకు నిప్పు పెడతారు. అయితే హనుమంతుడు ఊరకుంటాడా? ఆ మంటలతోనే మొత్తం లంకకు నిప్పు పెడతాడు. అందులో భాగంగా లంక చాలావరకు దహనం అవుతుంది. అయితే అప్పటికే హనుమంతుడి తోక చాలా వరకు కాలిపోతుందట. అలా కాలిన తోకకు ఏదో ఒక ఉపశమనం చేయాలి కదా! అదిగో ఆభక్తులు చేస్తున్నది అదే!

తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా సుచింద్రంలో బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు కలిసి ఒకే లింగ రూపంలో ఉద్భవించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఈ క్షేత్రం ఎంతో మహిమాన్వితమైనందున భక్తులచే ఆదరణ పొందుతున్నది. ఎంతోమంది ఈ క్షేత్రానికి వచ్చి స్వామివార్లను దర్శించుకుంటారు కూడా. ఈ క్షేత్రంలోనే హనుమంతునికి చెందిన 18అడుగుల ఎత్తున విగ్రహం కూడా ఉంది. స్వామివారు కూడా ఇక్కడ భక్తులచే విశేష నీరాజనాలు అందుకుంటూ ఉంటాడు. అయితే ఆ హనుమ విగ్రహానికి ఒక ప్రత్యేకత ఉంది. అదేమిటంటే . .

లంకా దహనంలో హనుమంతుని తోక చాలావరకు కాలిపోయిందని చెప్పాము కదా. అయితే ఆ కాలిన తోకకు ఉప శమనంగా అప్పట్లో ఆయన భక్తులు వెన్న రాసారట. ఈ క్రమంలోనే సుచింద్రం క్షేత్రంలో ఉన్న హనుమంతుని విగ్రహం తోకకు కూడా భక్తులు చాలా మంది వెన్న రాస్తుంటారు.అలా రాస్తే ఆయనకు ఉపశమనం కలుగుతుందని వారి నమ్మకం. ఇలా చేయడం వల్ల స్వామి ఆయురారోగ్యాలను,అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం.అందుకే ఆ క్షేత్రానికి వెళ్లిన భక్తులు ఎవరైనా స్వామివారి తోకకు వెన్న రాసి కానీ వెనక్కిరారు. చివరిగా మరో విషయం- స్వామి తోకకు వెన్న రాసే సాంప్రదాయం ఈనాటిది కాదు. తర తరలా నుండి జరుగుతున్నది.

# పుట్టిన తేదీకి,సంపాదనకు ఏమిటో సంబంధం చూడండి!




పురాతన సంఖ్యాశాస్త్ర ప్రకారం పుట్టిన తేదీ మీ ఆర్థికపరమై విజయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. సంపద,విజయాల రహస్యం పుట్టిన రోజును బట్టి ఆదారపడి ఉంటాయి. సంపాదన కోసం కష్టపడటం,విజయాలను సాధించి ప్రశాంతంగా గడపాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. కానీ అనుకున్నట్లుగా అందరూ దాని ఫలితాల్ని అందుకోలేరు. పురాతన శాస్త్రాల ప్రకారం మానవ జీవితం అదృష్టం, కర్మ అనే రెండు ప్రధానాంశాలపై ఆధారపడి ఉంటుంది. దీనిలో కర్మ తన చర్యలు,పనులు,ఉద్దేశాలపై ప్రభావం ఉంటే అదృష్టంపై జ్యోతిషశాస్త్రం,వేద విజ్ఞాన ప్రభావం ఉంటుంది.

**హిందూ జ్యోతిషం–** హిందూ జ్యోతిషశ్శాస్త్రం ప్రకారం పుట్టిన సమయం,తేదీ,రోజు,నెల,సంవత్సరాన్ని బట్టి వ్యక్తిగతంగా జన్మ పట్టికను తయారు చేస్తారు. ఇది జీవితానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలియజేస్తుంది.

అంకె లేదా సంఖ్యాశాస్త్రం.సంఖ్యలు వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపుతాయని పురాతన హిందూ మత గ్రంథాల్లో ఆ కాలం నాటి పండితులు పేర్కొన్నారు.

**పుట్టిన సంఖ్య–** పురాణాల ప్రకారం ప్రతి ఒక్కరికి మూడు సంఖ్యలు ఉంటాయి. అవి జననం,అదృష్ట సంఖ్య,పేరు,ఓ వ్యక్తి జనన సంఖ్య ఒకటి అనుకుంటే,దాన్ని ఉపయోగించి అతను పుట్టిన నెలలోని రోజును లెక్కిస్తారు.

అదృష్ట సంఖ్య.దీన్ని అతను పుట్టిన తేదీ,నెల,ఏడాదిని కలిపి లెక్కిస్తారు. ఓ వ్యక్తి 17 నవంబరు 1989లో జన్మించాడు. అనుకుంటే అతని అదృష్ట సంఖ్య 14 +11+ 1989 = 11: 1+1=2

**పేరులో సంఖ్యలు**

ఏ వ్యక్తి పరులోని అంకెలను కలిపి లెక్కిస్తారు.పేరులో ప్రతి అక్షరం విశ్వవ్యాప్తమైన శబ్దాలపై ఆధారపడి ఉంటుంది.

**పుట్టిన సంఖ్య: 1** అంకెతో ముడిపడి ఉంటే మీ చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచుతారు. ఆదివారం చక్కరతో చేసిన పదార్థాలను తింటారు. వీరు ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

**పుట్టిన సంఖ్య: 2** అంకెతో ముడిపడి ఉంటే సోమవారం ఉపవాసం ఉండండి. లేకపోతే ఆ రోజు ఉప్పును స్వీకరించకండి.

**పుట్టిన సంఖ్య:3** అంకెతో ముడిపడి ఉంటే గురువారం పసుపు రంగు దుస్తులు ధరించండి. దీనివల్ల మీ అదృష్టం పెట్టింపవుతుంది.

**పుట్టిన సంఖ్య: 4** అంకెతో ముడిపడి ఉంటే గణేశుడ్ని పూజించండి. దీనివల్ల జీవితంలో ఉండే ప్రతికూలతలు తొలగిపోతాయి.

**పుట్టిన సంఖ్య: 5** అంకె ఉంటే ప్రతి బుధవారం ఆవులకు బెల్లం,పచ్చడగ్గి తినిపించండి. అలాగే విఘ్నేశ్వర స్తోత్రాన్ని స్మరిస్తే జీవితంలో విజయాలు మీ వెంటే ఉంటాయి.

**పుట్టిన సంఖ్య: 6** అంకె ఉంటే గురువారం స్వీట్ లేదా చక్కర పూసిన ఆహార పదార్థాలను తీసుకొని లక్ష్మీ అష్టోత్తరాన్ని స్మరిస్తే మీ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగవుతుంది.

**పుట్టిన సంఖ్య:7** అంకె ఉంటే నల్లని రంగు కుక్కలకు సద్భక్తితో ఆహారం అందించి,శివునికి అభిషేకం చేస్తే మంచి జరుగుతుంది.

**పుట్టిన సంఖ్య: 8** అంకె ఉంటే రావిచెట్టు కింద నెయ్యితో దీపం వెలిగించాలి. అగరు వత్తులతో శని దేవుని పూజించాలి.

**పుట్టిన సంఖ్య: 9** ఉంటే ప్రతి మంగళవారం ఆంజనేయుడిని భక్తితో కొలవాలి. అలాగే హనుమాన్ చాలీసాను పఠించాలి.

## మీరు చదవాల్సిన పుస్తకాలు !

**శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:–**

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/–

**పాణిగ్రహణం లేక దాంపత్యం**

అన్నిమతాల వివాహ సాంప్రదాయాలు, హిందూ వివాహమంత్రాలు–వాటి వివరాలురూ. 25/

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:–**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/–

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా? రూ. 25/

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/–లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:–యజ్ఞోపవీతం** శివాలయం వీధి,మార్కాపురం–523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్. సెల్: 9966250595/ 9440458966

# శివదీక్షతో అద్భుత ఫలితాలు!!



**మా**నవుడి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సంసార బంధంలో చిక్కి ఈదలేకపోతున్నాడు. అనుక్షణం మానసిక ఆందోళనతో సతమతమవుతున్నాడు. ఎన్నో రకాల వ్యసనాలతో... చెడు అలవాట్లు...కుటుంబ కలహాలతో విసిగిపోతున్నాడు. ఇలాంటి సమస్యలను దూరం చేయాలంటే భక్తి ఒక్కటే మార్గం. మనిషిలో మార్పు తెచ్చేందుకు మాలాధారణ చేస్తే అన్ని సమస్యలు దూరమవడంతోపాటు మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. దీనిని తోడు మన సంస్కృతి,సంప్రదాయాలకు కట్టుబడి ఉంటాయి. మానవుడు దీక్ష కలిగి ఉంటే కామక్రోదాది అరిషడ్వర్గాలను జయించడంతో పాటు సన్మార్గంలో నడిపించి మోక్షం లభిస్తుంది.అందుకనే భగవంతుడిపై లీనమై ఉండేందుకు భక్తులు మాలాధారణరలు చేస్తుంటారు. అందులో అత్యుత్తమైనది శివదీక్ష.


ఈ ప్రపంచములో సృష్ఠి,స్థితి,లయములకు సకల చరాచర జీవకోటిని సంరక్షించుటకు కైలాసములో పార్వతీ పరమేశ్వరులు శ్రీశైలములో భ్రమరాంబా మల్లికార్జునులుగా, కాశీలో విశాలాక్షి విశ్వనాథలింగేశ్వరులుగా, సోమేశ్వర, మల్లికార్జున,మహాకాళేశ్వర,  అమరేశ్వర,వైద్యనాథేశ్వర,నాగేశ్వర,విశ్వేశ్వర,త్రయంబకేశ్వర,కేదారేశ్వర,మృశ్వేశ్వర అను ద్వాదశ జ్యోతిర్లింగములుగా వివిధ పుణ్యక్షేత్రములలో ప్రసిద్ధి చెందినారు. ఆ జగద్రక్షుడైన జగదీశ్వరుని ఎంత పొగిడినా తనివితీరడం **"ఓం నమశ్శివాయ"**"అను పంచాక్షరి మంత్రమును నియమ నిష్ఠలతో పఠించిన శివకోటి భక్త జనులకు సర్వపాపములు పటాపంచలు అయి ముక్తి మోక్షఫల ప్రదంబుల నొసంగి తరింపజేయును.

శివదీక్షను,నిష్ఠ,నియమమాలతో ఆచరించిన దేహపీడలు,అకస్మాత్ కలహములు తొలగి ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములతో శుభప్రదముగా జీవించునట్లు ఆశీర్వదించును. దేవతలందరితో శివుడు దయారస హృదయుడు భక్తుల మొరలాలించి వరాలిచ్చే భోళాశంకరుడు. శివ అంటే శుభము అని అర్ధము. ఇతర దేవతలకంటే శివుడు అవతారం ఎత్తుటకై మహాశివుడు ఎవరి గర్భమున జన్మింపలేదు. అవతార సమాప్తి,అన్నియు లీలలే.శివుడు నిర్మలుడు, నిర్గుణుడు. నిష్కలంకుడు,నిటలాక్షుడు, నిరంజనుడు. అట్టి ఆది దేవుడు శివుని ఆలంబమునముగా జేసుకొని,ఆచరింపబడేదే శివదీక్ష. జగన్మాతయైన పార్వతీదేవి కఠోరమైన శివదీక్షచేసి,ఆ పరమశివుని అనుగ్రహం వలన నిజమైన అర్ధాంగి అయినది. శివుని శరీరమందు అర్థభాగం స్వీకరించుటచే పరమేశ్వరుడు కూడా అర్ధనారీశ్వరుడయ్యాడు. శ్రీరామచంద్రుడు శ్రీరామలింగేశ్వరుని,శ్రీకృష్ణుడు శివదీక్షను,అర్జునుడు పాశుపత దివ్య దీక్షను స్వీకరించి తరించినట్లు చెప్పబడుచున్నది. మనకు తెలిసినంతవరకు శివదీక్ష పట్టినవారిలో మొట్టమొదటి భక్తురాలు పార్వతీదేవి,బ్రహ్మ,విష్ణు,ఇంద్రుడు మొదలైన దేవతలు,శ్రీరామచంద్రుడు,శ్రీకృష్ణుడు,అర్జునుడు భక్తకన్నప్ప నుండి,పర్వతుడు భక్తశిరియాళుడు మొదలైనవారు శివదీక్షను పాటించినట్లు విక్రమాదిత్యుని తామ్రశాసనము వలన తెలుస్తుంది. కార్తికేయుడు కూడా శివదీక్షను పూని దేవతా సైన్యాలకు అధిపతి అయినాడు. ఇంతటి దివ్య మహిమ గల శివదీక్ష ఎంతో ప్రాచీనమైనది. మాఘమాసంలోని మహాశివరాత్రితో మండల కాలం అనగా 40రోజుల్లో ముగియునట్లుగా ఆయరించుట మంచిది.

40రోజులు పూరై 41రోజున దీక్ష విరమించవలెను. మాఘమాసములోని మహాశివరాత్రితోగానీ,కార్తీకమాసంలోని దీక్ష పూర్తయ్యే విధంగా ఆచరించవచ్చును. మండల కాలం పూర్తి అయిన తర్వాత జ్యోతిర్ముడితో శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి,మల్లికార్జున స్వామికి నమస్కరించి,శ్రీశైల మహాక్షేత్రం నందుగల త్రిఫల వృక్షం క్రింద ఈ దీక్ష విరమణ చేయుట మిక్కిలి శ్రేష్ఠం. ఇది చేయలేనివారు అర్ధ మండలం అనగా 20రోజులు శివదీక్ష వహించిన 21వ రోజులో దీక్ష విరమణ చేయవలెను. ఈ శివదీక్షను స్థానిక శివాలయంలోని శివార్చకునితో కానీ,ఇంతకు పూర్వం శివదీక్షను స్వీకరించి వారితో గానీ మాలధారణను చేయించుకోవలెను.అట్టి మహత్తరమైన శివదీక్షను నియమానుసారం ఆచరించిన వారికి భూత,ప్రేత, పిశాచ,శతృ బాధలు,గృహారిష్టములు తొలగిపోవును. సర్వసంపదలు కలిగి సర్వసుఖములు పొందుదరు. శంకరాచార్యులవారు తన శివానందులూ ఓ పరమేశ్వరా! ఈ జగత్తులో సహస్రార్ధిలో దేవతలున్ననూ శాశ్వత మోక్షఫలమును ప్రసాదించువాడవు నీవేసుమా! కనుక నీ పాదపద్మములే నాకు శరణ్యము.

**శరీరానికి వ్యాయామం అవసరమైనట్లే,మెదడుకు పుస్తక పఠనం అవసరం.**

## వ్యక్తిత్వ వికాస కథలు



## గంట మోగక పోవడానికి 32 కారణాలు!!

ఒకప్పుడు ఇంగ్లాండు మహారాజు రాజధాని నగరం నుండి అపుడపుడు తన రాజ్యంలోని ఇతర ఊర్లను సందర్శించడం ఒక ఆనవాయితీగా పెట్టుకున్నాడు. ఆ విధంగా సందర్శిస్తున్నప్పుడు,ఆయన కొన్ని సందర్భాలలో ఆ ఊళ్ళోగల చర్చీలకు కూడా వెళ్ళేవాడు.అపుడు ఆయన గౌరవార్థం చర్చిలలో గంట మ్రోగించడం రివాజు.

ఒకసారి మహారాజు ఏదో ఒక ఊర్లోని చర్చిని సందర్శించడానికి వెళ్ళాడు. ఆ రోజు ఆ చర్చిలో మహారాజు రాకను సూచిస్తూ గంట మ్రోగలేదు. దాంతో మహారాజుకు కోపం వచ్చింది. చర్చిలోని ప్రధాన ఫాదర్‌ను పిలిచి మహారాజు తన రాకను తెలియజేస్తూ, నా గౌరవార్థం ఎందుకు మీ చర్చిలో గంట మ్రోగలేదు అని ఆగ్రహావేశాలతో ప్రశ్నించాడు.అందుకు ఆ ప్రధాన ఫాదర్ మహారాజా! ఈ చర్చిలో గంట మ్రోగకపోవడానికి 32 కారణాలు ఉన్నాయని జవాబిచ్చాడు. ప్రధాన ఫాదర్ జవాబు విని మహారాజు ఆశ్చర్యపోయాడు. విశ్మయం ధ్వనిస్తున్న స్వరంలో మహారాజు ఈ చర్చిలో గంట మ్రోగకపోవడానికి 32 కారణాలు ఉన్నాయా? ఆ కారణాలు ఏమిటో కాస్త చెప్పగలరా? అని అడిగాడు.

అందుకు స్పందిస్తూ ఆ ప్రధాన ఫాదర్ మహారాజా! ఈ చర్చిలో గంట మ్రోగకపోవడానికి ప్రధాన కారణం ఇక్కడ గంట లేదు అని చెప్పాడు.ఈ జవాబు విన్న తరువాత తక్కిన కారణాలు ఏమిటని? మహారాజు అడిగితే ఒట్టు.

ఆ విధంగానే భారతదేశం ఆశించిన మేరకు పురోగతి పొందనందుకు ప్రధాన కారణం.జనులలో దేశభక్తి కొరవడి ఉండడమే. దేశాభ్యుదయానికి దోహదం చేయాలనే భావన జనుల మనసులలో చాలినంత లేకపోవడమే.

## 2017లో ఈ తేదీలు వివాహాలకు అనుకూలమైన తేదీలు:-

ఇద్దరు వ్యక్తులు ఒక్కటవ్వడమనే శుభకార్యం పెళ్ళి. దీనిని అనేక వర్గాలకు చెందిన ప్రజలు తమ విశ్వాసాలకు అనుగుణంగా నిర్వహిస్తుంటారు.అయితే ఏ వర్గంవారు వివాహ శుభకార్యం నిర్వహించిన హిందువులు నిర్వహించే పద్ధతి మాత్రం కొంచెం విభిన్నంగా ఉంటుందనే చెప్పవచ్చు. ఎందుకంటే వారు ముందుగా వధూవరుల జాతకాలను బట్టి ముహుర్తాలను నిర్ణయించి అనంతరం ఫలాపా తేదీ,ఫలానా సమయం అని చెప్పి దాని ప్రకారం పెళ్ళిళ్ళు చేస్తుంటారు. ఈ క్రమంలోనే వారు నిర్ణయించే తేది సమయం ప్రకారమే వివాహాలు నిర్వహిస్తారు.అయితే వివవాహాల తేదీల విషయానికి వస్తే 2017లో ఏ నెలలో ఏఏ తేదీలు అనుకూలంగా ఉన్నాయో తెలుసుకుందాం!


**జనవరి:** కేవలం 29వ తేదీన వివాహానికి అనుకూలం.
**ఫిబ్రవరి:** 1,2,3,5,11,12,14,15,16,18,19,20,22,28వ తేదీలు. వివాహానికి అనుకూలం.
**మార్చి :** 1,2,5,10,11,12,14,15,16,17,18వతేదీలు అనుకూలం.
**ఏప్రిల్:** 1వతేదీ నుండి 12వ తేదీ వరకు,13,14,16 నుంచి 22వరకు,27,31తేదీలలో అనుకూలం.
**మే :** 1,4,6,7 నుంచి 14వరకు,16నుండి 22వరకు,27,31వతేదీలు వివాహానికి అనుకూలం.
**జూన్ :** 1,2,3,4,5,7,8,10,12 నుంచి 19వరకు అనుకూలం.
**జులై :** 25,27,28,29,30,31 తేదీలు అనుకూలం.
**ఆగష్టు :** 1,2,3,4,5,6,8,9,11,12,13,16,17 తేదీలు అనుకూలం.
**సెప్టెంబర్:** 21,22,23,25,27,28,29,30తేదీలు అనుకూలం.
**అక్టోబర్:** 1,2,4,5,6,7,9,11 తేదీలు అనుకూలం.
**నవంబర్:** 23వతేదీ నుంచి 27వరకు,29,30తేదీలు అనుకూలం.
**డిసెంబర్ :** ***ఈనెలలో వివాహ ముహూర్తాలు లేవు.***

# కనకధారా స్తోత్రం శంకరులవారు బంగారు ఉసిరిక్కాయలను కురిపించిన ఇల్లు ఇదే!




ఈ స్తోత్రం వెనుక ఒక సంఘటన ఉంది. జగద్గురు శ్రీఆదిశంకరులు సన్యాసం స్వీకరించిన తరువాత భిక్షాటన కోసం బయలుదేరి ఒక పేదరాలి ఇంటికి వెళ్లారు. ఆమె దగ్గర వేయడానికి ఏమీ ఉండదు. ఉపవాసం విరమించిడానికికని ఎండు ఉసరికాయ దాచుకుంటుంది. ఏమి ఇవ్వలేకపోతున్నానని బాధపడుతూ తన దగ్గరున్న ఎండిపోయిన ఉసిరికాయను శంకరుల పాత్రలో వేస్తుంది. అది గమనించిన శంకరులు ఆమె కొరకు మొట్టమొదటి సారిగా లక్ష్మీదేవిని ప్రార్ధిస్తారు.ఆ స్తోత్రమే కనకధారా స్తోత్రం ఇది చాలా శక్తివంతమైనది. లక్ష్మీదేవి కరుణించి బంగారపు ఉసిరిక్కాయలతో వర్షం ఆ ఇంటిపై కురిపిస్తుంది. ఈ ప్రదేశం ప్రస్తుతం కేరళలోని పజమ్‌తొట్టం అనే చోట ఉంది. ఇప్పటికి ఇల్లు పరిరక్షింప బడుతుంది. మనం కూడా వెళ్లి ఆ ఇంటిని దర్శించవచ్చు. కేరళాలోని ఆలువ- పజమ్‌తొట్టం సమీపం(17కి.మీ)ఉంది.

## ఈ గుళ్ళో ప్రసాదంగా బంగారం,వెండివంటి విలువైన వస్తువులు ఇస్తారు.






దేవాలయానికి వెళ్ళగానే మనసు ప్రశాంతంగా మారు తుంది. భక్తిభావంతో పులకించి పోతుంది. ఇక పూజారి ఇచ్చే ప్రసాదంతో నోరు కాస్త తియ్యబడుతుంది. అదే పూజారి అద్దునో,చెక్కర పొంగలినో,పులిహోరనో కాకుండా బంగారం, వెండిలాంటి విలువైన వస్తువులను ప్రసాదంగా అందిస్తే ఆశ్చర్య పోతున్నారా?మీరు విన్నది నిజమే.మన మధ్యప్రదేశ్‌లోని రత్లామ్ అనే నగరంలో ఉన్న మహలక్ష్మీదేవాలయాన్ని సందర్శించిన భక్తులకు బంగారం,వెండితో పాటు నోట్ల కట్టలను కూడా ప్రసాదంగా ఇస్తున్నారట. దంతెరాస్ పండుగను పురస్కరించుకొని మహాలక్ష్మీదేవికి చాలా మంది భక్తులు కిలోల చొప్పున బంగారం,వెండి కడ్డీలు వేలకోట్ల రూపాయలు కానుకగా సమర్పిస్తారట. దంతెరాస్ నుండి దీపావళి వరకు ఈ ఆలయమంతా భక్తులతో కిక్కిరిసి ఉంటుందట. భక్తుల నుండి వచ్చిన విలువైన కానుకలను తిరిగి భక్తులకే ప్రసాదంగా పంచడం ఈ ఆలయం ప్రత్యేకత. దంతెరాస్ పండుగ ముగినిస మరుసటిరోజు నుండి బంగారం,వెండి లాంటి విలువైన వస్తువులను దేవీ దర్శనం చేసుకున్న భక్తులకు ప్రసాదంగా పంచిపెడుతుంటారు. ప్రసాదంగా తీసుకున్న ఈ వస్తువులను భక్తులు అలాగే తీసుకెళ్లి ఇంట్లో పూజగదిలో ఉంచుతారట. ఇలా చేయడం వల్ల సకల కష్టాలు తొలగి ధన సంపదలు ప్రాప్తిస్తాయని వారి నమ్మకం.

## అమూల్యం. . ఈక్షణం


సమయాన్ని గురించిన రహస్యం ఒకటుంది.
రేపు అనేది ఎన్నటికీ రాదు! ఎందుకంటే ..నిన్న
మనం రేపు అనుకున్నదే ...ఈరోజంటే!!







## వికాస మంత్రాలు



-నిన్న అనేది గతం
రేపు అనేది ఓ రహస్యం
కానీ నేడు అనేది ఓ వరం
అందుకే ఓ బహుమానం లాంటిది ఈ వర్తమానం.
దాన్ని సంపూర్ణంగా ఆస్వాదిద్దాం!
-మనం దిగులుగా ఉంటే,గతంలోమునిగి పోయినట్లు,మనం అతురత పడుతుంటేనేమో భవిష్యత్తులో విహరిస్తున్నట్లు,మనం శాంతంగా ఉంటేనే వర్తమానంలో జీవిస్తున్నట్లు!
-చింతించడం వల్ల నిన్నటి బాధ తీరిపోదు,దిగులు పడటం వల్ల రేపటి దు:ఖం దూరం కాదు. నేటి సుఖమే నాశనం అవుతుంది!




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.



## భరతుడు

భరతుడు శ్రీరామచరితములో త్యాగశీలుడిగా చెప్పవచ్చును. భరతుడు ధర్మానువర్తనుడై,సదాచార సంపన్నుడై,అన్నగారి అడుగుజాడలలో నడచినవాడు. అవకాశం అరచేతిలోకి అందిపుచ్చుకున్నట్లు వచ్చినా సూత్ర బద్ధుడై,భోగభాగ్యాలను తృణీకరించినవాడు. తప్పుచేసిన తల్లిని దూషించి, రాముడే తన దైవమని అయోధ్య తనకు అవసరంలేదని రాముడి లేని అయోధ్య తనకు అవసరంలేదని మంత్రులందరినీ సమావేశపర్చి తండ్రిగారి అంత్యక్రియలు పూర్తి అయిన తర్వాత శ్రీరాముడి వద్దకు వెళ్ళి ఈ రాజ్యము, ఈ సంపద తనకు అవసరంలేదు.తల్లిగారు చేసిన పొరపాటును దిద్దుకొననిమ్ము. ఈ విశాల కోసల సామ్రాజ్యాన్ని అయోధ్యానగర వాసుల మనోరథాన్ని నీవు తప్ప మరెవ్వరూ తీర్చగలరు సోదరా! ఇది నా తరం కాదు. ఈ రాజ్యభారం నీవే మోయుము. తండ్రిగారు పద్నాలుగు సంవత్సరములు అలా నిన్ను అడవులకు వెళ్ళమని ఆదేశించెనేమో, ఆయన కూడా నాడు లేడు. నీ పట్టాభిషేకానికి ఎవరూ అడ్డురారు. రా వచ్చి సుఖంగా అయోధ్యానగరాన్ని ఏలుకో! ఇది నా విన్నపం అని ప్రార్థించెను.

అంతట శ్రీరాముడు తన తండ్రిగారి మరణానికి తీవ్ర మనోవేదన చెంది గంగానదిలో తండ్రిగారికి తర్పణలు విడచి,నేను తండ్రిగారి ఆదేశమును పాటిస్తాను. ఆయన జీవించి వున్నా లేకున్నా మాట సత్యము.అందువలన నీవే తల్లిగారి కోరికను అమలుపర్చు. నా వనవాసం అనంతరం నగరంలోని ప్రవేశించగలను. ప్రస్తుతం నేను నార వస్త్రములు,జటలు ధరించి దీక్షాకంకణుడై నుంటిని అని పలికెను. కానీ భరతుడు ప్రాయోపవేశం చేయబోయెను. అతన్ని నివారించి కనీసం నేను తిరిగి వచ్చువరకు అయోధ్యానగరమునకు ప్రతినిధిగా పరిపాలన చేయుము. ప్రభువు లేని రాజ్యము, పెనిమిటిలేని భార్య,చుక్కలు లేని రాత్రిలా కాంతిహీనములు సారరహితముగా ఉంటాయి. పైగా శత్రువులు విజృంభించి రాజ్యంలో అశాంతిని,దుర్మార్గాన్ని,హింసను ప్రజ్వరిల్లచేస్తారు.కావున నీవు అత్యంత జాగరూపుడవై ఉండమని ఆదేశించెపు. తన ఆనవాళ్లగా పాదుకలను భరతునికి అనుగ్రహించెను. అంతట భరతుడు శ్రీరామ పాదుకలను రాముని బదులుగా శిరస్సుపై నుంచుకొని,అయోధ్యకు తిరగి వెళ్ళి పోయెను. అన్నయ్యా ! నీవు గడువులోపల తిరిగి రాకపోయినా నేను అగ్ని ప్రవేశం చేస్తాను. నీ మాదిరిగా నేను నారవస్త్రములు ధరించి,సకల సుఖ భోగభాగ్యాలు దాసజనకుల సేవలు అన్నీ విసర్జించుతాను. నేను కూడా పట్టణ వాసము చేయను. ఊరివెలుపల నంది గ్రామమున ఏర్పాటు చేసుకొని 14ఏళ్ళు నీ కొరకు ఎదురుచూస్తానని నిష్కర్షగా చెప్పినవాడు భరతుడు.

భరతుడు కైక కుమారుడు. శ్రీరామునికి తమ్ముడు. కైక కోరిన రెండు వరాలను శ్రీరాముడు వనవాసానికి పోవలసి వచ్చెను. తల్లి మనసులో దుర్బోధ కలిగించిన మందరను శతృఘ్నుడు చంపబోయెను. భరతుడు అది తప్పని వారించెను. తల్లిని నిదించెను.తాను ఈ నగరంలో లేను మేనమామ ఇంటిలో ఉన్నప్పుడు ఇలాంటి దుర్మార్గపు పనులు ఎందుకు చేశావని తల్లిని నిందించెను.

ప్రియరాముని వియోగము వలన దశరథుడు మరణించెను. అంతకు ముందు రాత్రి కౌసల్యకు తన యుక్త వయసులో వేటకు వెళ్ళినపుడు చేసిన తప్పిదమును వివరించెను. అది ఒక శ్రావణకుమారుని కథ.అది ఒక ముని బాలకుని మరణం.అది ముసలి దంపతులు ఇచ్చిన శాపం. దశరథుడు దు:ఖబాధతో మరణించెను. ఆ వార్తను మంత్రులు, ఆచార్యులు కేకయ రాజ్యములో ఉన్న భరత శత్రుఘ్నులకు తెలియపర్చిరి. వెంటనే తిరిగి రమ్మనమని ఆదేశించిరి. ఆ రాత్రి భరతుడికి పలురకాల దుశ్శకునాలతో స్వప్నం కనెను. భరతుడు ఆదుర్తతో అయోధ్యకు తిరిగి వచ్చెను. అయోధ్యా నగరము భర్తను కోల్పయిన స్త్రీగా విచారవదనంతో ఉ ండెను.తీవ్ర మనోవేదనకు గుర్రై తండ్రిగారి అంత్యక్రియలు,సంస్కారక్రియలు నిర్వహించెను. శ్రీరాముడిని ఎలాగైనా ఒప్పించి అయేధ్యకు తీసుకొని రావలెనని బలమైన కోర్కెతో తన మంత్రివర్గ సమాశ పర్చి తన నిర్ణయాన్ని తెలియవారిముందుంచి,అనుమతితో రాముని చేరెను. మార్గమధ్యములో ఈ సేనా వాహిణిని చూసి రాముని సంహరించడానికి బయలుదేరారోమోనని గుహుడు భయపడి అతనిని తాను వధించెదననెను.గుహుడు దశరథునికి మిత్రుడు. శ్రీరామునికి శ్రేయోభిలాషి కావున రాముని క్షేమము కోరినవాడై భరతుని అంతరంగమును తెలుసుకొనెను. సద్బుద్ధి కలిగివున్న భరతకుమారుని మెచ్చుకొని ముందుకు వెళ్లనిచ్చెను. గంగానది ఆవలి వైపుకు చేర్చెను.

శ్రీరాముని వనవాసం పూర్తయ్యి తిరిగి వచ్చేంత వరకు తను కూడా సంసార సుఖాలు,భౌతిక భోగాలను త్యజించి మునివలె నారు వస్త్రాలు ధరించి పాలన చేసెను. అన్నగారి అడుగుజాడల్లో నడచిన తమ్ముడెవరంటే మారుమాటాడక భరతుని పేరు చెప్పుకోవచ్చును.

**మిగతా వచ్చే నెలలో. . .**

**గ్రహణశక్తి సంపదల్లోకెల్లా సంపద.**

## 2017 జనవరి 27న భయంకరమైన మౌని అమావాస్య ఆరోజు ఈ పని మాత్రం చెయ్యండి!!

ఈ కొత్త సంవత్సరం జనవరి 27న మౌని అమా వాస్య. చాలా ప్రమాదకరమైనదని,అందువల్ల ఆరోజు అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి పొన్నలూరి శ్రీనివాస గార్గేయ తెలిపారు. ప్రతి సంవతత్సరం సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశిం చిన అనంతరం వచ్చే తొలి అమావాస్యను పుష్య అమావాస్య లేదా మౌని అమావాస్య అంటారని చెప్పారు. అయితే వచ్చే జనవరి జనవరి 27న రానున్న మౌన అమావాస్య, ఏటా వచ్చే అమావాస్యలా కాకుండా చాలా సమస్యలతో కూడిందని పేర్కొన్నారు. ఆ రోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మౌనంగా ఉండాలని సూచించారు. అంతసేపు మాట్లాడకుండా ఉండలేని వారు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకైనా తప్పకుండా మౌనంగా ఉండాలని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ఆ సమయంలో మాట్లాడితే గ్రహాల ప్రభావం వల్ల మరుసటి రోజు నుంచే ఇబ్బందులు తలెత్తుతా యన్నారు.

ప్రస్తుతం వృశ్చిక రాశిలో సంచరిస్తున్న శనిగ్రహం 2017 అక్టోబర్ 26న సహజ గమనంతో ధనస్సు రాశిలోకి ప్రవేశించవలసి ఉందని,కానీ ఈ లోపే అతి గమనంతో ధనస్సు రాశిలోకి ప్రవేశిం చవలసి ఉందని,కానీ ఈ లోపే అతి గమనంతో హడావిడిగా జనవరి 26వతేదీ రాత్రి 7.31 గంటలకు ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తుందని శ్రీనివాస గార్గేయ చెప్పారు. ఇలా ప్రవేశించిన శని తిరిగి వృశ్చిక రాశిలోకి జూన్ 21వ తేదీకి చేరుకుంటుందని తెలిపారు. వృశ్చిక రాశిలో కొంతకాలంపాటు ఉండి సహజ గమనంతో అక్టోబర్ 26న ధనస్సు రాశిలోకి తిరిగి ప్రవేశిస్తుందన్నారు. అందువల్ల 2017వ సంవత్సరం అంత శుభప్రదమైనది కాదని, అందువల్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చంద్రశేఖరపురం శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక!

ప్రకాశంజిల్లా చంద్రశేఖరపురం శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా అనుమల వీరాంజనేయ శాస్త్రి, అధ్యక్షులు పంచాగ్నుల రామ మూర్తి, ఉపాధ్యక్షులుగా మంకాల సత్యనారాయణశాస్త్రి, కార్య దర్శిగా వితపు వెంకట నారాయణ పద్మప్రసాద్,సంయుక్త కార్య దర్శి కంభాలదిన్నె చంద్ర శేఖరకిరణ్ కుమార్, కోశాధికారి సుసరిరి రామకృష్ణ, ఉపకోశాధికారి వితపు నాగరాజారావు, సభ్యులు వంకేశ్వరం మల్లికార్జునరావు,వితపు శ్రీహర్ష,గాదిరాజు కృష్ణసుధాకరరావు,జంగా కుసుమహరనాథబాబా లను ఏకగ్రీవం గా ఎన్నిక జరిగింది.

(చీమలమర్రి వెంకట సుబ్బారావు)

## తిరువనంతపురం శ్రీపద్మనాభస్వామిని దర్శించుకోవాలంటే- ఆడవారు తప్పక చీరెను ధరించాలి!



మహిళలు చీరలు ధరించి మాత్రమే ఆ గుడికి వెళ్ళాలని హైకోర్టు తీర్పు నిచ్చింది. సల్వార్ కమీజ్,చుడీదార్లతో ఆలయ ప్రవేశం కుదరదని స్పష్టం చేసింది. కేరళలోని ప్రసిద్ధ శ్రీ పద్మనాభ స్వామి ఆలయంలోకి మహిళలు సల్వార్,కమీజ్, చుడీదార్లను ధరించి వెళ్ళవచ్చని ఆలయ కార్య నిర్వాహణాధికారి సతీష్ నవంబర్ 30న ప్రకటించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కొందరు భక్తులు కేరళ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు ఆలయ కార్యనిర్వాహ ణాధికారి నిర్ణయాన్ని రద్దు చేసింది. మహిళలు చీరలు ధరించి మాత్రమే ఆలయంలోకి ప్రవేశించాలని స్పష్టం చేసింది. అయితే ఆ అలవాటు లేనివారు సల్వార్ కమీజ్,చుడీదార్లపై ధోతిని పైటగా వేసుకోవాలని సూచిం చింది.


యజ్ఞోపవీతం పత్రిక
ప్రతి బ్రాహ్మణుని హృదయ స్పంధన!
ప్రతి బ్రాహ్మణుడు ఈ పత్రిక ద్వారా లబ్ది పొందాలి!!

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !**

చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

# సోదరి బృందంతో కృష్ణవేణి

–శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,



ఈశ్వర చంద్ర విద్యాసాగర్

*గత సంచిక తరువాయి. . .*

ఈశ్వరచంద్ర విద్యాసాగరుడు అంటే నిజంగానే విద్యకు సాగరుడే. ప్రముఖ రచయిత మానవతావాది. ఇంకా మాతృదేవోభవా! అనే ఉపని షత్తు వ్యాఖ్యానికి నిలువుటద్దం కూడా. ఈయన సంస్కృత కళాశాలలో ఆచా ర్యునిగా పనిచేశారు. ఆ సమయంలో విద్యాసాగరుని వెంటనే చూడాలని ఉన్నదని,ఆయన మాతృమూర్తి కబు రు పంపింది. విద్యాసాగరు స్వయంగా సెలవుచీటి ఇచ్చారు.కానీ ప్రిన్సిపాల్ సెలవును మంజూరు చేయలేదు. తల్లా? ఉద్యోగమా?. వెంటనే విద్యాసాగరుడు తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేశాడు. ఉద్యోగానికి రాజీనామా చేస్తాడని ఊహించలేదు ఎవరు. విద్యాసాగరుని పట్టుదల అందరికీ తెలుసు.చివరకు కళాశాల ప్రిన్సిపాల్ సెలవు ఇచ్చి, రాజీమానాను బుట్టదాఖలు చేశారు. మధ్యాహ్నమంతా ప్రయాణం చేసి,కాలినడకన రాత్రికి దామోదరు నది ఒడ్డుకు చేరారు. ఇక దామోదరు నదిని దాటి ఆవలి తీరం చేరారు. రాత్రి సమయం భీభత్సంగా ఉంది వాతావరణం. వరదనీటితో ఆ నది పొంగి పొర్లుతుంది. ఆవలి తీరానికి చేర్చేం దుకు ఏ పడవవాడు ముందుకు రాలేదు. ఎంతో ధనాన్ని ఇస్తాన న్నాడు. ధనం కంటే ప్రాణం విలువ ఎక్కువ అని అన్నారు నావి కులు.అయితే తన ప్రాణం కంటే అమ్మ చాలా విలువైనది విద్యాసారునికి.ఆలశ్యం చేయకుండా దామోదరు నదిలోకి దూకాడు. సాహసం చేశాడు. విజయం సాధించాడు. మాతృ మూర్తిని దర్శించాడు. సురక్షితంగావిద్యాసాగరుడ్ని ఒడ్డుకు చేర్చింది కన్నతల్లి ప్రేమయే కాదు,విద్యా సాగరుని మీతృప్రేమకు పొంగిపోయింది. ఆ దామోదరుని నదీమ తల్లి క్షేమంగా ఒడ్డుకు చేర్చింది.

**మాతా-పితృ సేవ:-**

పుడంరీకుడు కాశీయాత్ర చేయదలచి ప్రయాణ మయ్యాడు భార్యతో ప్రయాణించి,గంగాతీరం వద్దకు వచ్చిందని తెలుసుకున్నాడు.అక్కడేవున్న కుక్కుటమహర్షి ఆశ్రమం ఎదురుగా ఉన్న ధర్మశాలలో విడది చేశారు. ఆశ్రమంలోకి ప్రవేశించి అయ్యా ! మహిమాన్వితమైన కాశీ ఎంత దూరంలో ఉన్నదని ప్రశ్నించాడు పుడంరీకుడు.కాశీ ఎంత దూరంలో ఉందో నాకు తెలియదన్నారు కుక్కుట మహర్షి.పుండరీకుడు ఇంత దగ్గరగా ఉన్న కాశీ క్షేత్ర దర్శనం చేయని నీ జన్మ ఒక జన్మనా?, నీబ్రతుకు ఒక బ్రతుకా? కడుపుకు కూడు దొరుకుతుందని కాబోలు యోగి వేషం వేశావు అని నవ్వుచూ,పుండరీ కుడు ఆ ఆశ్రమాన్ని బదిలాడు. కుక్కుట ముని ఇదేమీ పట్టించుకోలేదు.ఆ రాత్రి పుండరీకునికి మెలకువ వచ్చింది. ఎదు రుగా ఉన్న కుక్కుట ముని ఆశ్రమము లోనికి ముగ్గురు స్త్రీలు మహిళ రూపాలతో ప్రవేశించడం చూచాడు. వారు పిశాచులని భయపడ్డాడు.ఆ స్త్రీలు ఆశ్రమాన్ని ఊడ్చి ముగ్గులు పెట్టి దివ్యతేజోవంతులై బయటికిరావడం చూచాడు.వారిని వీరెవరని ప్రశ్నించాడు.తాము గంగా,యమున,సరస్వతులమని వారు చెప్పారు. ప్రతిదినం మా యందు స్నానం చేసే మనుషుల పాపాలను మేము చూసుకుంటాము. అపుడు మేము మలిన రూపులమవు తాము. కుక్కుట మహర్షికి సేవలు చేసి మా పాపాలను పరిహరిం చుకొని,వెళుతుంటామని చెప్పి వారు వెళ్ళి పోయారు.



పుండరీకుడు తాను కుక్కుట మునిని పరిహాస పూర్వకంగా నిందించుట తప్పని గ్రహించి, ఆయన పాదములపై పడ్డాడు. అంతకు ముందు పుండరీకుడు తల్లితండ్రులను నిర్లక్ష్యంచేసేవాడు. అది తెలిసిన కుక్కుట ముని తల్లితండ్రుల సేవయేచాలు ఎంతో పుణ్యము వస్తుందని చెప్పాడు.మానవ ధర్మాన్ని తెలుసుకున్న పుండరీకుడు తల్లితండ్రులను సేవించి చంద్రభాగా నదినే తనవద్దకు తెప్పించుకున్నాడు.మాతాపితరుల సేవ చేయుచోట సర్వతీర్థాలు ఉంటాయి. సర్వతీర్థాలు మానవుల పాపాలను ప్రక్షాళన చేసేవే. ఆ నదీమ తల్లుల మనస్సు అటువంటిది.

**మాతృహృదయం:-**

హరిదాసు ఠాకూర్ జన్మత: మహమ్మదీయుడు. మహా భక్తుడు. శ్రావ్యమైన కంఠంతో ప్రతినిత్యం 3లక్షల కృష్ణనామాలను రచించేవాడు. మహమ్మదీయుడై ఉండి హైందవదేవతల నామాలు ఉచ్చరించడం,సంకీర్తనలు చేయడం కూడదని మహమ్మదీయులు చెప్పారు. అతడు మానలేదు. నవాబు చేత మహమ్మదీయులు చెప్పిం చారు.హరినామ సంకీర్తనలను మానలేదు. నదులలో త్రిప్పుతూ, కొరడాలతో కొడుతూ,అతనిని భయభ్రాంతులు చేయదలచారు. అతడు భయపడలేదు. చిత్తు చిత్తుగా కొట్టి,ఇక ప్రాణం పోయిందని భావించి,అతనిని గంగానదిలోకి తోసివేసి వెళ్ళిపోయారు. గంగా


మిగతా ప్రక్కపేజీలో. . .

26వ పేజీ తరువాయి . . .

మాతకు అందరూ బిడ్డలే! అందరూ తనవారే.ఆ తల్లి చల్లని స్పర్శ అమృతం తాగినట్లయ్యింది ఠాకూర్‌కు.అతడు మెల్లగా కళ్ళు తెర చాడు. అలల తాకిడికి అతని సజీవ శరీరం ఆవల తీరానికి చేరింది.తాను చైతన్య మహాప్రభు వద్దకు వెళ్ళాలని సంకల్పించు కున్నాడు. జీవితాన్ని చరితార్థం చేసుకున్నాడు. ఇదంతా ఆ మాతృ మూర్తి చల్లని స్పర్శవలననే గంగమ్మ తనబిడ్డను కాపాడింది.

**కొత్తజీవితం:-**

చల్లావర్ఝుల గోవిందశాస్త్రి 12ఏళ్ళు గురుకులవాసం చేసి,సమస్త శాస్త్రాలు అభ్యసించాడు. కృష్ణానది ఆవలితీరంలో



ఉన్న వేదాద్రిలో ఆయన అత్తగారిల్లు ఉంది. ఒకసారి ఆయన భార్య పుట్టింటికి వెళ్ళింది.మరునాడే ఆమెకోసం వేదాద్రికి పయన మయ్యాడు. కృష్ణా నదికి ఆకస్మికంగా వరదలు వచ్చాయి. ప్రాణా పాయం ఏర్పడింది. కృష్ణవేణి తరంగాలు ఆయనను భయపెట్ట సాగాయి. సర్వశాస్త్రాలు తెలిసిన ఆయన ఆపసన్యాసం తీసుకున్నాడు. అపుడు కృష్ణానది శాంతించింది. ఆవలి తీరానికి చేరాడు. సన్యాసంతో మరు జన్మ తీసుకున్నట్ల య్యింది. మరుజన్మ లోని పేరే నారాయణ తీర్థులు.

ఆనదిలో సన్యసించకపోయినట్టయితే గోవిందశాస్త్రి మరణించేవాడు. సన్యాసం తీసుకున్న తరువాత నూతన జన్మ కలిగింది. నూతన జన్మలోనే **"శ్రీకృష్ణలీలాతరంగిణి"** రచించాడు. అమ్మకు తన బిడ్డడు సామాన్యుడుగా కావడం ఇష్టముండదు. నయానో,భయానో గొప్పవాడిగా చుస్తుంది. కృష్ణవేణి తరంగాలు భయపెట్టి గొప్పవానిగా చేశాయి. అది మాతృమనస్సు.

**అవతలి ఒడ్డు:-**

మానవ జీవితాన్ని నదితోను,సాగరంతోనూ పోలుస్తారు.స్వయంగా ఆనదిని,సాగరాన్ని దాటటం కష్టం. అందుకని ఆ నావను ఉపయోగించాడు. నావను నడిపేవాడే గురువు. గురువు సహాయంతో ఆవలితీరం చేరవచ్చు. పారమార్థికంగా ఆలోచిస్తే ఆవలి తీరమైన ముక్తివద్దకు చేర్చేవారే సద్గురువు. సద్గురువును గుర్తించాలి. సద్గురువు తీరాన్ని చేర్చగలరనే నమ్మకంతోనే ఉండాలి. అటువంటి సద్గురువుకు ఏసేవ చేసి మెప్పించ గలము. అసలు గురువును గుర్తించగలమా?

**గురువే నావికుడు:-**

సిద్ధారుడు సాక్షాత్తు శివఅవతారం అంటారు. ఆయన దేశాటన చేస్తూ,మహానది తీరానవున్న భద్రాక్షమనే గ్రామానికి వచ్చాడు. అక్కడ శివలింగాన్ని దర్శించి నదీతీరానికి వచ్చాడు. రెండు రోజులుగా నదిని దాటేందుకు పడవ రాలేదు.మూడవ రోజున పడవ వచ్చింది. సిద్ధాగురువులు పడవ ఎక్కబోతుంటే నావద్ద చిల్లిగవ్వలేదు అన్నాడు.నీ దగ్గర ఏది ఉందంటే జీర్ణమైన లంగోటి ఉందని విసిరేశాడు సిద్ధుడు. నావికుడు దాటేందుకు అందరివద్దా దక్షిణ ప్రతిసారి వచ్చేడబ్బుకంటే సిద్దార్థుడిని మహిమ అని తెల్పాడు.ప్రయాణీకులను ఉండమని ప్రార్థించి,ప్రేమపూర్వకంగా సిద్దరూడుడు లంగోటి అవసరమైనంత పేదలకు ఇచ్చివేశాడు నావికుడు. నావికుడు ఆశ్చర్యపోయాడు. సిద్ధారూడుల వంటివారు వచ్చింది తన సంపదలను సేకరించుటకు కాదు,మానవజీవితమనే మహానదిని దాటించి ముక్తిని ప్రసాదించడానికే.

ఒకసారి సిద్ధారూడుడు గోకనిపురానికి వచ్చాడు. అక్కడ నదిని దాటాలి. అక్కడ నావికుడు బలిష్టుడిగా కన్పిస్తున్న సిద్ధారుడుని చూచి నవ్వుచూ,ఆ నావను తీసుకొని వెళ్ళి నీటిలో పెట్టు అని అన్నాడు. సిద్ధారుడు నావను ఎత్తి నీటిలో వేశాడు. పది మంది కూడా ఎత్తలేని నావను,ఒక్కడే ఎత్తడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది.నీవెవడివయ్యా అని నావికుడన్నాడు. నీవలనే నేను ఒక నావికుడినే,నీవు నదికి ఒక ఒడ్డునుండి అవతల ఒడ్డుకు దాటిస్తావు. నేను సంసారమనే జలనిలో మృత్యువు నుండి అమృతత్వమనే తీరానికి చేరుస్తానని చెప్పాడు.


మిగతావచ్చే సంచికలో . . .

## బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా ద్రోణంరాజు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా ద్రోణంరాజు రవికుమార్ ఎన్నికయ్యారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ నియామకం చేపడతామని,13జిల్లాల్లో పర్యటించి సమాఖ్యను మరింత బలోపేతం చేస్తామని రవికుమార్ తెలిపారు. సమాఖ్య జాతీయ,రాష్ట్ర ప్రతినిధులు కోటశంకరశర్మ,చెరుకుపల్లి రఘు రామయ్య,యం.యల్.యన్.శ్రీనివాస్.టి,నారాయణశర్మ తదితరులు రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు.

### తిరుమలకు పాదయాత్ర చేసిన శర్మకు ఘనస్వాగతం

రైల్వేకోడూరు: ఆధ్యాత్మిక గురువు,వేదపండితులు దేవరకొండ భానుమూర్తిశర్మ తిరుమలకు కాలినడకన వెళ్ళి డిసెంబర్ 24వతేదీన రైల్వేకోడూరు చేరిన సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. బ్రాహ్మణ సంఘ గౌరవాధ్యక్షులు బి.సుదర్శన శర్మ,కార్యదర్శి ఏ.రాజగోపాలశర్మ,కోశాధికారి యం. సుబ్రహ్మణ్యం,శర్మకు పూలమాలతో సత్కరించారు. గడచిన 23సంవత్సరాలుగా లోకకళ్యాణార్థం,అన్నమయ్య కాలిబాటను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని,సకాలంలో వర్షాలు పడి ,రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఈ పాదయాత్ర ఆశయమని భీమశర్మ తెలిపారు. ఆయనతో సుమారు వెయ్యిమంది భక్తులు అనుసరించారు.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

***ప్రశ్న:సంధ్యాకాలంలో పూజలు చేయుట మంచిది అంటారు కదా? దానికి ప్రత్యేక సమయం వున్నదా?***

***జవాబు:*** సంధ్యాకాలంలో అంటే పగటికి రాత్రికి మార్పు ఆరంభ మయ్యే కాలం. రాత్రి పూర్తి అయి సూర్యోదయం ప్రారంభం దగ్గర నుండి ప్రాత: సంధ్యాకాలం .పగటికాలమును ప్రాత:సంగవ, మధ్యాహ్న,అపరాహ్ణ,ఆయం సమయాలుగా విభజించారు. ప్రాత: సంగవ,మధ్యాహ్నకాలములు దేవతా ఆరాధనలకు అర్చనలకు, వ్రతములకు విశేషం.అందులో ప్రాతస్సంధ్యా కాలములో అర్చన చేయు అలవాటు వున్నవారు సూర్యోదయానికి రెండు గంటల ముందు ప్రారంభించి దేవతా అర్చనలు చేయవచ్చు. సంధ్యావందనం అర్హత ఉన్నవాఈరికి యితర దేవతా ఆరాధనా సంధ్యావందనం ముందు చేయుట సరికాదు.సంధ్యలో సూర్యారాధన ప్రధానం ఇక ఇతరులకు సంధ్యావందనం లేనివారి విషయమై ఉదాహరణకు సూర్యోదయం 6గంటలకు అనుకోండి.ఉదయం 4గంటల నుండి దేవతా ఆరాధనలు చేయవచ్చు. 4గంటల ముందు చేయరాదు . దేవతలను నిదుర లేపరాదు. పంచాంగంలో వ్రాసిన సూర్యోదయా నికి 48 నిముషాల లోపు అర్చనలు పూర్తిచేసి సంధ్యాకాల పూజలు చేయుట చాలా మంచిది. ప్రాతస్సంధ్యలో సూర్య ఆరాధన,తులసీ అర్చన విశేషం.సాయం సంధ్యాకాలంలో కూడా పంచాంగంలో ఉటంకించిన సూర్యాస్తమయమునకు ప్రారంభించి 48 నిమిషాల వరకు విశేషఫం. అని చెప్పబడింది. ఉభయ సంధ్యలలో దేవతా అర్చన చేయు వారిని భగవంతుడు త్వరగా అనుగ్రహిస్తారు.సాయం సంధ్యలలో తులసి అర్చన నిషేధం.దుర్గా అర్చన విశేషం.సాయం సంధ్య అంటే పగలు వెళ్ళిపోతూ రాత్రి ప్రారంభం అయ్యే కాలము అని అర్థం.1.12నిముషములు సాయంసంధ్య ప్రదోషం అంటే సూర్యాస్తమయం తరువాత 2-24ని॥లు. సూర్యోదచ సూర్యాస్తమయ ములు పంచాంగం లేదా క్యాలండర్ ద్వారా తెలుసుకోవచ్చు. ఉభయ సంధ్యలలోను సూర్య ఆరాధన చేయువారికి ఆరోగ్యం.ఐశ్వర్యం, భోగ భాగ్యం లభిస్తాయి. సాయం సంధ్యలో దుర్గా అర్చన చేయువారికి నరఘోష నివారణ,కార్యసిద్ధి వంటి ఫలితాలు అందుతాయి. అవర్ణా కాలము పూజలకు నిషేధము.పితృకార్య విశేషం అపరాహ్ణ కాలం.

***ప్రశ్న: ఇంటి ముంగిట ముగ్గుకు విశేషములు ఏమైనా వున్నవా?***

***జవాబు:*** భారతీయ సంస్కృతిని గౌరవించేవారికి యింటి ముంగిట ముగ్గు చాలా విశేషం కలిగి వున్నది. నిత్యం యింటి ముంగిట ప్రాత:కాలంలో యింటిలోని వారు బయటకువెళ్ళవలెను అనిన, డబ్బులు ఖర్చు చేయదలచినా,బయట ముగ్గు వేయకుండా వెళ్ళకుండా వెళ్ళకూడదు అని పెద్దల వాదన. ఇల్లు శుభ్రం చేసి పూజా గది ముంగిట,ఇంటి ముంగిట,తులసికోట ముంగిట ముగ్గు వేసిన తర్వాతనే దేవతార్చనలు చేయడం ఒక అలవాటు. ముగ్గులో అలంకరణ జరగనిదే దేవతాహ్వానం చేయరాదు అని నిబంధన. **"ఆగమారంధంతు దేవానాం గమనార్థంతు రాక్షసాం"** అని ఘంటా నాదం చేయు సమయానికి ఇంటి ముంగిట శుభ్రం చేసి ముగ్గులు వేయడం ద్వారానే దేవతలు లోపలకు వస్తారు. అని పెద్దల వాదన. అందువలన ఈ మంచి కార్యమును ఆచరించి ఐశ్వర్యవంతులు కావాలి.ముగ్గు లేకుండా పూజ ప్రారంభిస్తే దేవతలు లోపలకు రారు. మన ఇంటి ముందు ముగ్గు ఎవరో వేయడం శ్రేయస్కరంకాదు.

***ప్రశ్న: సదాచారము అనగా ఏమి?***

***జవాబు:***లలితాసహస్రనామంలో "సదాచారప్రవర్తికా"అనే నామం ఆధారంగా **"సదాచారం"** గురించి అడిగినట్లు తెలుస్తుంది. సత్ ఆచారం మంచిదయిన ఆచారం. అందరికీ ఆమోదయోగ్య మయిన ఆచారం-దీనిని సదాచారం అనాలి.అందరికీ ఆమో దం అయ్యేది. అంటే మంచివారికి అందరికీ ఆమోద మయినది అయి వుండాలి. అది ఎలా వస్తుంది అంటే - గురు వులు వేదశాస్త్ర పురాణ,అవగాహనతో ఆచరించిన నడవడి ఏదయితే వుంటుందో దాన్ని మనం అనుష్ఠిస్తే అది సదాచారం అవుతుంది. ఆధారం లేనిది యితరులకు యిబ్బంది కలిగించేది సదాయారం కాదు. మనం ఏ పనిచేసినా (భక్తి,జ్ఞాన,యోగ,వేదాంత,కర్మ కాండ, వైరాగ్య విషయాలకు సంబంధించిన వంటి వాటిలో) అది ఒక పురాణ ఆధారమో,వేద ఆధారయో,శాస్త్ర ఆధారమో, మహర్షిప్రోక్తమో అయివుండాలి. అటువంటిది సదాచారం. మన బుద్ధికి తోచిన విధంగా ప్రవర్తించినా అది ఒక వేళ శాస్త్ర ఆధారమయిన విషయం అయితే అది సదాచారమే. అలా కాకపోతే **"సదాచారం"**అనిపించు కోదు. సదాచారం కానిది ఏదయినా వుంటే అది అనుష్ఠించేవారి వలన సజ్జనులు ఎప్పుడూ యిబ్బందిపడుతూ వుంటారు.

***ప్రశ్న: ఇతిహాసం,పురాణములకు భేదం ఏమిటి?***

***జవాబు:*** ఇతిహాసం ఒకే నాయకునికి సంబంధంగా చరిత ముడి పెట్టుకుని ఉంటుంది. రామాయణంలో రామచరిత, భారతంలో పాండు చరిత ప్రధానాంశములు. కాబట్టి ఇతిహాసము లు అయినవి. పరాణములు పంచలక్షణ సాన్య ధర్మములతో సాగుతాయి. సన్గము,ప్రతిసర్గము,వంశము,మన్వంతరము, వంశానుచరితము కలిగి పురాణములు సాగుతాయి. ఒక ప్రధాన నాయకుడు మాత్రమే ఉండరు.

*సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశోమన్వంతకానిచ*
*వంశాను చరితం చేతి లక్షణానాంతు పంచకం.*

**మిగతా వచ్చే సంచికలో. ..**





# చాణక్యుడు స్త్రీల గురించి చెప్పిన 11 విషయాలు-

జీవితంలో ముందుకెళ్ళాల్సిన తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ఇతరుల పట్ల వ్యవహరించాల్సిన తీరు,సమాజంలో మన నడక వంటి అనేక అంశాలలో చాణక్యుడు మనకు అనేక నీతి బోధలు చేశాడు. అవన్నీ మన ప్రగతికి ఆయా సందర్భాల్లో ఉపయోగపడతాయి. అయితే చాణక్యుడు అవేకాదు స్త్రీల గురించి కూడా పలు విషయాలు మనకు తెలియజేశారు. అవి ఏమిటంటే . . .

**1.**అబద్ధాలు చెప్పడం,స్వార్థం,అసూయ,కఠినంగా ప్రవర్తించడం,మూర్ఖత్వం,పరిశుభ్రత పాటించకపోవడం,క్రూరత్వం వంటి అంశాలు స్త్రీలలో ప్రధానంగా ఉంటాయట. వీటి వల్ల చాలా మంది స్త్రీలు జీవితంలో ముందుకు రాకుండా అలాగే ఉండిపోతారట. ఇవి వారికి బద్ధ శత్రువులట.

**2.**పురుషుల కన్నా స్త్రీలకు ఆకలి రెండు రెట్లు,సిగ్గు నాలుగు రెట్లు,ధైర్యం ఆరు రెట్లు, కోరిక ఎనిమిది రెట్లు ఎక్కువగా ఉంటాయట.

**3.**ఏ విషయంలోనైనా స్త్రీ భర్త అనుమతి తీసుకోవాలట. అలా తీసుకోకపోతే ఆ భర్త ఆయుష్షు తగ్గుతుందట. అంతేకాదు అలాంటి భర్త కన్నా భార్యే ముందుగా చనిపోయి నరకంలో బాధలు అనుభవిస్తుందట.

**4.**పురుషుడి శరీరంలో ఉన్న బలాన్ని,శక్తిని స్త్రీ ఒక్క దెబ్బకే లాగేయగలదట. మళ్ళీ ఆ బలం,శక్తి పాలు తాగితేనే వస్తాయట.

**5.**యువతి ఎంత అంద విహీనంగా ఉన్నా మంచి కుటుంబానికి చెందినదైతే వివాహం చేసుకోవచ్చుట. కానీ ఎంత అందంగా ఉన్నా కుటుంబం మంచిది కాకపోతే అలాంటి యువతిని పెళ్ళాడకూడదట.

**6.**ఆచరణలో పెట్టకపోవడం వలన వ్యక్తి జ్ఞానం నశిస్తుందట. పురుషుడు తన నిర్లక్ష్యం కారణంగా అన్నీ కోల్పోతాడట. ఓ కమాండర్ లేని కారణంగా సైనికులు పరాజయం పాలవుతారట. అదే విధంగా భర్త లేని కారణంగా స్త్రీ నాశనమవుతుందట.

**7.**అగ్ని,నీరు,స్త్రీ,మూర్ఖుడు,పాము,బడాబాబులు వీరి నుంచి చాలా దూరంగా ఉండాలట.లేదంటే ప్రమాదమని చాణక్యుడు చెప్పాడు.

**8.**మర్యాద ఇచ్చి పుచ్చుకోవడం అనేది రాజకుటుంబీకుల నుంచి,సంభాషణ ఎలా చేయాలనే దాన్ని పండితుల నుంచి,అబద్ధాలు ఎలా ఆడాలనే విషయం జూదగాళ్ల నుంచి నేర్చుకోవాలట. అదే విధంగా స్త్రీల నుంచి కపటం,వంచన ఎలా చేయాలో నేర్చుకోవాలట.

**9.**ఇత్తడి పాత్రలను బూడిదతో,రాగి పాత్రలను ఆమ్ల పదార్థాలతో ఎలా శుభ్రం చేయవచ్చో అలాగే రుతుక్రమం అనేది స్త్రీలను శుభ్రం చేస్తుంది.

**10.**రాజు,మత గురువు,స్త్రీ,వీరితో అస్సలు చనువుగా ఉండరాదట. అలా ఉంటే ఎప్పటికైనా ప్రమాదమట.

**11.**స్త్రీ మనస్సును అస్సలు అర్థం చేసుకోలేమట. వారిలో కొందరు ఒక మగాడితో మాట్లాడుతూ,మనస్సులో మరికొందరిని ఊహించుకుంటూ,వేరొకరు వెళ్తుంటే వారి వైపు చూస్తారు. అలాగే ఎవరైతే పురుషులు తమను ఫలానా స్త్రీ బాగా ప్రేమిస్తుంది అని అనుకుంటారో వారు ఆ స్త్రీలకు బానిసలవుతారట.

**గమనిక:** ఈ పేజీలో బ్రాహ్మణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యాసరూపంగా పంపిన ప్రచురిస్తాం ప్రఖ్యాంతిగాంచిన బ్రాహ్మణ మహిళల గురించి ఫోటోతో పంపవిన ఉచితంగా ప్రచురిస్తాం.వ్రాసిన వారి పేరు,ఫోటోను ,వారి పేరుతోనే వ్యాసం ప్రచురిస్తాము.వినియోగించుకోగలరు. **-సంపాదకులు**

# రోజూ ఒక గ్లాస్ వేడి నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగితే 9లాభాలు ఏమిటో తెలుసుకుందాం!

ఆరోగ్య యజ్ఞం



**ని**మ్మకాయలను తరచూ మనం వంటకాల్లో ఉపయోగిస్తుంటారు. దీని రసంతో పులిహోర లేదంటే నిమ్మకాయలతో పచ్చడి చేసుకుని తినడం మనకు అలవాటు. ఈ క్రమంలో కొందరు నిమ్మరసం తలకు చుండ్రు పోయేందుకు బాగా పెట్టుకుంటారు. అయితే నిమ్మతో మనకు తెలిసిన ఉపయోగాలు ఇవే.

కానీ నిజానికి నిమ్మ వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నిత్యం ఉదయాన్నే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక నిమ్మకాయను పూర్తిగా పిండి ఆ నీటిని తాగితే దాంతో మనకు ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలు కలుగుతాయి. పలు అనారోగ్యాలు దూరమవుతాయి. శరీరానికి కీలక పోషకాలు లభిస్తాయి. అసలు ఇలా రోజూ నిమ్మ రసాన్ని తాగుతుంటే ఎలాంటి మెడిసన్ వాడాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలో నిమ్మరసం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇపుడు మనం తెలుసుకుందాం.

**రోగనిరోధక శక్తి ఇన్‌ఫెక్షన్లకు . . .:** నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్లు,సి.విటమిన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సహజ సిద్ధమైన యాంటీ బయెటిక్,యాంటీ పంగల్,యంటీ వైరస్ గుణాలు ఉండడం వల్ల పలు రకాల ఇన్‌ఫెక్షన్లు ఇట్టే నయమవుతాయి.

**కిడ్నీ స్టోన్స్** : ఒక గ్లాసు వేడినీటిలో నిమ్మరసం రోజూ తాగుతుంటే పొటాషియం లెవల్స్ పెరుగుతాయి. సిట్రేట్ స్థాయి కూడా మెరుగుపడతాయి. దీంతో నెమ్మదిగా కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి.

**గాల్ బ్లాడర్ స్టోన్స్:** రోజూ నిమ్మరసాన్ని తాగుతుంటే గాల్ బ్లాడరీ స్టోన్స్ కూడా పోతాయి. దీంతో కడుపు నొప్పి రాదు. క్రమం తప్పకుండా ఆ నీటిని తాగుతుంటే గాల్ బ్లాడర్ సమస్యలుయ రావు.

**వ్యర్థాలు:** నిత్యం మనం తినే ఆహారం,పీల్చే గాలి,తాగేనీరు వంటి వాటి వల్ల మనకు శరీరంలోకి విష పదార్థాలు వచ్చినడతుంటాయి. ఈ క్రమంలో రోజూ నిమ్మ రసాన్ని తాగుతుంటే దాంతో ఆ వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. దాంతో ఎలాంటి రోగాలు దరి చేరవు.

**చర్మానికి:** యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల నిమ్మరసం మన చర్మానికి మంచి చేస్తుంది.చర్మం కాంతివంతంగా మారుతుంది. మృదువుగా తయారవుతుంది. ముడతలు,మచ్చలు ఉండవు.

**జీర్ణాశయ సమస్యలకు:** నిత్యం నిమ్మరసాన్ని తాగుతుంటే జీర్ణాశయ సంబంధసమస్యలు రావు. ప్రధానంగా గ్యాస్,అసిడిటి, మలబద్దకం,అజీర్ణం వంటివి రావు.

**అధిక బరువుకు:** శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే ఔషధ గుణాలు ఉన్నాయి. దీంతో అధిక బరువు ఉన్నవారు నిమ్మరసం తాగితే ఫలితం ఉంటుంది. అంతేకాదు ఇలా తాగడం వల్ల రక్తం సరఫరా మెరుగుపడుతుంది. గుండె సంబంధ సమస్యలు కూడా రావు.

**వాపులకు,ఫ్లూ జ్వరానికి:** నొప్పులు,వాపులు ఉన్నవారు నిమ్మరసం తాగితే ఫలితం ఉంటుంది. కీళ్ళ నొప్పులు ఉన్నవారికి ఇది ఉపకరిస్తుంది. అదేవిధంగా ఈ కాలంలో వచ్చే ఫ్లూ జ్వరం,దగ్గు,జలుబు వంటి సమస్యలు పోతాయి.

**మధుమేహానికి** : మధుమేహం ఉన్నవారు నిమ్మరసాన్ని తాగుతుంటే దాంతో వారి రక్తంలోని గ్లూకోజ్ స్థాయి అదుపులోకి వస్తుంది. మధుమేహం అదుపులో ఉంటుంది.

## ఉచితంగా అన్నిరకాల ఆపరేషన్లను చేస్తున్న పెద్ద ఆసుపత్రి

రాజస్థాన్‌లోని ఉదయపూర్ అనే ఊరుకు 23కిలోమీటర్ల దూరంలో ఉమర్ద అనే ఒక గ్రామం ఉంది. అక్కడ ఉన్న ఆసుపత్రిలో అన్ని రకాల రోగములకూ ఫీజు లేకుండా వైద్యం లేక ఆపరేషన్ జరుపబడుతున్నది. అక్కడ రోగితోపాటు ప్రక్కన వారిని చూసుకునే వారికి కూడా ఉండడానికి మరియు ఆహారం,నీరు వంటి వాటినకి డబ్బులు ఏమీ తీసుకోరు. పసిఫిక్ సంస్థ వారి ఇతర వైద్యశాలలో వైద్యానికి డబ్బులు తీసుకుంటారు గాని,ఉమర్ద గ్రామంలో ఉన్న ఈ బ్రాండ్ ఆసుపత్రిలో ఎటువంటి డబ్బులు తీసుకోరు.పసిఫిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,అంబువా రోడ్,ఉమర్ద గ్రామం,(తహసిల్)గిర్వా,ఉదయపూర్– 312025,రాజస్థాన్.ఇక్కడ ఆధునిక వైద్య ఉపకరణాలు,నమ్మకమైన పరీక్షలు,ఉచిత మందులు,ఉచిత ఆపరేషన్లు,అన్ని రకములైన వైద్య పరీక్షలు కూడా ఫ్రీ కలదు. ఒపిడి,ఆపరేషన్ వసతులు,వార్డ్/లోపల వసతులు,మైనర్/మేజర్ ఓ.టి,ఫియోథెరఫి,లాబ్, ఇ.సి.జి,పార్మసీ సేవలు అన్నీ కూడా ఉచితమే.24గంటలు ఎమర్జన్సీ సేవలు,ప్రతిరోజూ 8 నుంచి 10 ఆపరేషన్లు (ఆదివారం కాకుండా) జరుపబడును.**కాంటాక్టు నెంబర్లు: 09352054115,09352011351,09352011352.**

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ఆంధ్రప్రదేశ్‌లో...

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 2017 నూతన సంవత్సరంలో వివవిధ కేటగిరిలకు సంబంధించిన దాదాపు 2000పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమైంది. వీటిలో పంచాయితీ సెక్రటరి,గ్రూప్–1,డిగ్రీ లెక్చరర్స్,డిప్యూటి సర్వేయర్లు వంటి పోస్టులు ఉన్నాయి. పంచాయితీ సెక్రటరీలు–1054పోస్టులు,గ్రూప్–1–100పోస్టులు,డిగ్రీ లెక్చరర్లు–255పోస్టులు,డిప్యూటి సర్వేయర్లు–200పోస్టులు.

### తెలంగాణాలో...

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు (గ్రూప్–3) –400కు నోటిఫికేషన్ విడుదల కానున్నది. వీటిలో వాణిజ్య పన్నుల శాఖలో 250 పోస్టులు,ఇతర డిపార్టుమెంట్‌లలో 150పోస్టులు ఉన్నాయి.

తెలంగాణ–గురుకుల పాఠశాలల్లో 2వేల444పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.

వైద్యశాఖలో 1526 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ త్వరలో జరుగనున్నది.

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

సిండికేట్ బ్యాంకులో 400ప్రొబేషనరీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది.

ఎల్.ఐ.సిలో ట్రైనీ పోస్టులు 100 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది.

విజయాబ్యాంకులో 44 ప్రొబెషనరీ మేనేజర్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. వయోపరిమితి: 1–10–2016నాటికి అభ్యర్థి వయస్సు 20నుంచి 35సం॥ల లోపు విద్యార్హత: డిగ్రీ,ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా,దరఖాస్తు చివరితేది: 9–1–2017.

ఎన్ఎల్‌సీ ఇండియా –100ట్రైనీ ఇంజనీర్స్,మెకానికల్:50పోస్టులు,అర్హత: మెకానిల్ ఇంజనీరింగ్–60శాతం మార్కులు, ఎలక్ట్రికల్–(ఈఈఈ)–15పోస్టులు,ఎలక్రిటకల్:(ఈసిజి)–5పోస్టులు,అర్హత:గ్రీ ఇన్ ఎలక్ట్రానిక్స్–ఇంజనీరింగ్ /ఏఎంఐఈ నుంచి ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో 60శాతం మార్కులు,సివిల్ :10పోస్టులు,సివిల్ ఇంజనీరింగ్–60శాతం మార్కులు.

బి.యస్.యన్.యల్‌లో టెలికం ఆఫీసర్ పోస్టులు–2,510 జూనియర్ ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యింది. విద్యార్హత: బి.ఇ/బి.టెక్ పూర్తి చేసి ఉండాలి. ఎంపిక విధానం–గేట్–2017 స్కోర్.దరఖాస్తు చివరి తేది: 31–1–2017.

ప్రసారభారతి నోటిఫికేషన్: ప్రసారభారతిలో మల్టీటాస్కింగ్ స్టాఫ్(నాన్‌టెక్నికల్)ఖాళీల భర్తీకి అర్హత గల మెట్రిక్యులేషన్ ఖాళీల సంఖ్య:33,23–1–2017నాటికి అభ్యర్థి వయసు 18 నుంచి 25సం।7ల మధ్య ఉండాలి. రాతపరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. దరశాస్తు చివరి తేది: 23–1–2017.

ఇండియన్ ఎయిర్ ఫోర్సు కమిషన్డ్ ఆఫీసర్స్ పోస్టులకు– రాత పరీక్ష ఫిబ్రవరి–26,అర్హత:ఇంటర్/ఎంపి.సి)–60శాతం మార్కులు,డిగ్రీలో అయితే–ఫస్ట్ క్లాస్ మార్కులు ఉండాలి.వయస్సు:24సం॥లోపల,

<u>రానున్న నోటిఫికేషన్లు:–</u>

ఆర్.ఆర్.బి.నుండి 23వేల 801పోస్టులకు జనవరిలో నోటిఫికేషన్

సికింద్రాబాద్ ఆర్.ఆర్.బిలో 2వేల 801పోస్టులు,అర్హత: 10వ తరగతి/ఐ.టి.ఐ/డిప్లొమా/10+2 ఉత్తీర్ణత.

ఎంపొక విధానం: రాత పరీక్ష + ఆప్టిట్యూడ్ టెస్టు ఉంటుంది.

స్టాఫ్ సెలక్షన్ కమీషన్ మల్టీటాస్కింగ్ (నాన్‌టెక్నికల్) నోటిఫికేషన్ రానున్నది.

రాతపరీక్ష: ఏప్రిల్ 16,–మే,7వతేదీలోగా జరుగనున్నది. కేవలం మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుతుంది.

**బలం అందరికి ఉంటుంది. సంకల్పబలం కొందరికే ఉంటుంది.**

రెగ్యులర్ చిన్నారుల పేజి

# సత్సాంగత్యము

పెద్దలు చెప్పిన నీతి కథ



దేవర్షి అయిన నారదుడు సాక్షాత్ శ్రీమహావిష్ణువు యొక్క అవతారరూపుడు. అందుకనే యోగీశ్వరేశ్వరుడైన శ్రీకృష్ణుడు **"దేవర్షీణాంచ నారదః"**అని అన్నాడు. అట్టి మహనీయుడైన నారదుడు ఒకసారి శ్రీకృష్ణుని దర్శించుటకై వచ్చి దండప్రణామములు చేసి,**"భగవాన్! సత్సాంగత్యము యొక్క ఫలము దయచేసి వివరముగా చెప్పండి"**అని కోరినాడు. జగద్గురువైన శ్రీకృష్ణుడు సత్సంగత్య మహిమ అనుభవ పూర్వకంగానే నారదునికి తెలియచేయాలని సంకల్పించి **"నీవు తూర్పు వైపుగా వెళితే ఒక పేడ కుప్ప కన్పిస్తుంది. అందులో వున్న పేడ పురుగును సత్సంగత్య మహిమేమిటని ప్రశ్నించు"**అని చెప్పి జగన్మోహనంగా చిరునవ్వు నవ్వాడు. పరమాత్మ ఆదేశానుసారము చేశాడు నారదుడు. నారద మహర్షి ప్రశ్న అడిగాడో లేదో గిల గిలలాడుతూ ప్రాణాలు విడిచింది. ఆ పేడ పురుగు. ఇలా జరిగిందే అని దుఃఖిస్తూ శ్రీకృష్ణుని వద్దకు వచ్చి జరిగినదంతా విన్నవించుకున్నాడు నారదుడు. జరిగినది విని జగన్నాటక సూత్రధారి ఇలా అన్నాడు.**"ఇప్పుడు పశ్చిమ దిశగా వెళ్ళు ఒక పాడుపడిన దేవాలయంలో నివశిస్తున్న పావురం కన్పిస్తుంది.నీ సందేహం అది తీర్చగలదేమో చూడు"** వెంటనే బయలుదేరి పావురంను కలుసుకొని ప్రశ్నవేశాడు నారదుడు.ఆదేమి చిత్రమో ఆ కపోతం నారద మహర్షి పాదాలపై పడి ప్రాణాలు విడిచింది. **"ఇదేమి వింత! ఇంకా ఎన్నివిధాల ఆభగవంతుడు నన్ను పరిక్షించదలచాడో"** అని చింతిస్తూ శ్రీకృష్ణుడి వద్దకు వచ్చి విన్నవించుకున్నాడు. **"అలాజరిగిందా నారదా! అయితే ఈసారి ఉత్తర దిక్కుగా వెళ్ళు అక్కడ సంస్థానంలోని మహరాజ్‌కు చక్కని మగశిశువు పుట్టాడు. నీ సందేహంను ఆ శిశువు తీర్చగలడు."** అని చెప్పి చిరునవ్వు ఒలకబోసాడు. లీలామానుష విగ్రహుడైన నందనందనుడు మొదటి రెండు మార్లు జరిగినది తలచుకొని కొంచెం సంకోచించినాడు నారదుడు. సర్వజ్ఞుడైన స్వామి అది గమనించి **"నారదా! నిర్భయంగా వెళ్ళు ఈ సారి అంతా సుభమే జరుగుతుంది"** అని ఆశీర్వదించాడు. వెంటనే నారదుడు బయలు దేరి ఆ శిశువు వద్దకు వచ్చి **"ఓ పాపాయి మహాత్ముల సాంగత్యం వలన కలిగే ప్రయోజమేమిటి?"** అని ప్రశ్నించాడు. నారదుడు ప్రశ్నించిన మరుక్షణం ఆ పశిపాప ఒక దేవతలా మారిపోయి భగవత్ స్వరూపుడైన నారదునికి యధావిధిగా ప్రణమిల్లి ఆశ్చర్యంగా చూస్తున్న నారదునితో **" దేవర్షి! అలా ఆశ్చర్యపోతున్నారేమిటి? పేడకుప్పలో నున్న పేడ పురుగును నేనే,అపుడు నా జన్మ జన్మాంతరాల పుణ్యఫలము వలన అమోఘమైన నీ దర్శనం లభించినది.**ఆ జన్మలో కూడా నీ దర్శన భాగ్యముచే రాజ పుత్రునిగా జన్మించినాను. మరలా ఈ జన్మలో ఈ దుర్లభ దర్శనం కలిగినందువలన దైవత్వం లభించినది. మహాత్ముల సాంగత్యం యొక్క మహిమ ఇంతటిది అని దేవలోకానికి వెళ్ళిపోయాడు.

## పిల్లలూ ఈ కథలోని నీతిని మరొకమారు చూద్దాం!

**1.జగద్గురువైన ఆదిశంకరులు**

*"సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వమ్ ।*

*నిర్మోహత్వే నిశ్చలితత్వే జీవన్ముక్తిః"॥*అని ఉపదేశించాడు. అంటే జీవన్ముక్తికి ప్రథమ సోపానము సత్సంగత్యము. రాజకుమారుడు చెప్పినట్లు ఆ సత్సంగత్వము పురాకృత పుణ్యము వలన కలుగును. కాబట్టి మనము మంచిపనులు చేస్తేనే సత్పురుషుల సాంగత్యము తద్వారా జీవన్ముక్తి కలుగును. ఈ కారణముగనే ఇంద్రునిచే శాపగ్రస్తుడైన యయాతి (యయాతి కథ చూడండి) కూడా కనీసం తనను సత్పురుషుల సాంగత్యములో ఉండనివ్వమని ప్రార్థించి సద్భువనములో ఉండుటకు దేవేంద్రుని వద్ద వరం తరించాడు. కనుక మనము ఎల్లప్పుడు మంచివారితో ఉండి వారినుండి మంచిని గ్రహించి తరించాలి. దుష్టులకు ఎల్లప్పుడూ దూరము ఉండాలి.

# పదయజ్ఞం-1 (జనవరి-17)

నిర్వహణ:
శ్రీమెరికపూడి సీతాపతిరావు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | ■ | 4 | | 5 |
| | ■ | | ■ | | ■ | | ■ | |
| 6 | | ■ | 7 | | | ■ | 8 | |
| ■ | ■ | 9 | ■ | | ■ | 10 | ■ | ■ |
| 11 | | | | ■ | 12 | | | |
| ■ | ■ | | ■ | 13 | ■ | | ■ | ■ |
| 14 | | ■ | 15 | | | ■ | 16 | 17 |
| | ■ | 18 | ■ | | ■ | 19 | ■ | |
| 20 | | | ■ | | ■ | 21 | | |

**ఆధారాలు-అడ్డం**

**1.**పాతకాలపు ధాన్యం కొలమానము.
**4.**సంవత్సరము.
**6.**దీనిని వేయవచ్చు.పీకవచ్చు.
**7.**వ్యాపారం కోసం వెళ్లే జన జంతు సమూహము.
**8.**గూఢచారి.
**11.**క్షయవ్యాధి.
**12.**సర్పాలరాజు
**14.**ఎక్కువ కాదు.
**15.**ఈ నీరు పన్నీరు.
**16.**అల్లేత్రాడు
**20.**పద్మము.
**21.**పెద్ద సుత్తి.

**ఆధారాలు-నిలువు**

**1.**క్రింది నుంచి వేద విభాగము.
**2.**పెద్దముద్ద.
**3.**యజ్ఞంలో దేవతలకిచ్చేది.
**4.**ఇది గూడా యజ్ఞంలో దేవతలకు.
**5.**హస్తాభరణం.
**9.**పాలు.
**10.**బోదకాలు.
**13.**దీనిని చూచి మిగిలిన పంక్తులు రాస్తారు.
**14.**అంబుజము.
**17.**సన్నగా ఉంటే ఇలా ఉన్నాడందురు.
**18.**దీనితో ఒకప్పుడు మంచాలల్లేవారు.
**19.**తలంబ్రాల గింజ.

## నిబంధనలు:-

**1.**ఈ పదయజ్ఞం -1,కూపన్‌ను ఫిబ్రవరి 10వతేదీలోగా మా కార్యాలయానికి పంపాలి.
**2.**పదయజ్ఞం కూపన్లలో కరెక్టు సమాధానాలు ఇచ్చిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేయబడును.
**3.**మార్చి 2017 సంచికలో విజేతల జాబితాను ప్రచురించబడుతుంది.
**4.**మార్చినెలాఖరులోగా విజేతలకు సంబంధిత బహుమతి పంపబడుతుంది.

**బహుమతులు:-**


**మొదటి బహుమతి-.రూ.200/-విలువ జేసే ఆధ్యాత్మిక పుస్తకము పంపబడును.**
**ద్వితీయ బహుమతి: రూ.100/-ల విలువజేసే ఆధ్యాత్మిక పుస్తకాలు పంపబడతాయి.**
**మూడవ బహుమతి: రూ.50/- విలువగల పుస్తకాలు పంపబడతాయి.**

కూపన్లు తక్కువగా వస్తే ఒక బహుమతికే కుదించ బడుతుంది.కూపన్లు ఎక్కువ సంఖ్యలో వస్తే లాటరీ విధానంతో ముగ్గురు విజేతలను ఎంపికచేయబడుతుంది. బహుమతులు నిర్దేశించిన నెలలోగా అందని పక్షంలో మా కార్యాలయానికి విజేత ఫోన్ లేదా ఉత్తరం వ్రాయవచ్చును.

ఈ కూపన్ కట్ చేసి రూ.5/-పోస్టల కవర్‌లో పెట్టి కవర్‌పై చిరునామా ఈ క్రింది విధంగా వ్రాయాలి-

**పదయజ్ఞం-1**
**కేరాఫ్ యజ్ఞోపవీతం కార్యాలయం,**
**5/51,శివాలయం వీధి,**
**మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.**

ఈ పదయజ్ఞం విషయంలో మీరు మాట్లాడా లనుకుంటే సెల్: **9440458966**ను సంప్రదించవచ్చు.



# జనవరి నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

**మేషం :**



శుక్ర,కుజుల శుభస్థితి వల్ల కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తారు.అనుకున్న పనులు నెరవేరుతాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంతోషం,ధనం,వస్త్రలాభాలు కలవు. రవి,బుధ గ్రహాల దోషం ఉంది. తెలియక కొన్ని పొరపాట్లు చేస్తారు. కలహసూచన. ఆలోచించి కర్చు పెట్టాలి. రవి,బుధ గ్రహాల ధ్యానశ్లోకాల పఠనం సత్ఫలితాలకు మార్గం సుగమం చేయగలదు.

**వృషభం:**




రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. మాట పట్టింపులకు పోకూడదు. వృథా ప్రయాణాలు చేయకండి. శత్రువులతో జాగ్రత్త,ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదు. మాటల విషయంలో జాగ్రత్త. ఆర్థిక నియంత్రణ అవసరం. రవి, కుజ,బుధ,శుక్ర గ్రహాల ధ్యానశ్లోకాలు చదివి శుభఫలితాలు పొందగలరు.

**మిధునం:**



శుక్రగ్రహ శుభస్థితి వల్ల వస్త్రలాభం,గురుభక్తి,స్వధర్మం,చిత్తశుద్ధి,కార్యాల్లోవిజయం. రవి,కుజ,బుధ గ్రహాల వల్ల కుటుంబసభ్యుల మధ్య విబేధాలు రాకుండా జాగ్రత్తపడాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపండి.ఆర్థికంగా జాగ్రత్తలు అవసరం.పొదుపు పాటించాలి. స్థానచలనం సూచితం.అధికారుల కోపానికి గురవకుండా, ఓర్పుగా వ్యవహరించండి. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యానశ్లోకాలు చదివి శుభఫలితాలు పొందగలరు.

**కర్కాటకం:**



రవి,బుధ,శుక్ర,గ్రహాల శుభస్థితి వల్ల సుఖాలు పొందడమే గాక,మనోధైర్యంతో ప్రయత్నించిన కార్యాల్లో విజయం సాధిస్తారు. దేహారోగ్యం,సంతోషం,వస్త్రధాన్యది లాభాలు కలుగుతాయి. విద్య,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయమై అధికారులను కలుస్తారు. ఫలితం సానుకూలంగా వస్తుంది. కుజదోషం ఉంది.విదేశీ ప్రయాణాలు ఉన్నాయి. ఋణబాధ ఎక్కువ. కుజగ్రహ ధ్యానశ్లోకం చదివితే మంచి జరుగుతుంది.

**సింహం :**



రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. అప్రమత్తంగా ఉండాల్సిన సమయం.బుద్దకం ఆవరిస్తుంది. మొహమాటంతో డబ్బులు ఖర్చు చేయకండి. ఆరోగ్యం,పేరు ప్రఖ్యాతలు వంటి విషయాల్లో అశ్రద్ధగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదురౌతారు. రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల ధ్యానశ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.

**కన్య :**




కుజ,బుధ గ్రహాల శుభస్థితి వల్ల వస్త్ర,ధాన్య,ధనలాభాలుంటాయి. యశస్సు మానసిక ఉల్లాసాన్ని పొందుతారు.న్యాబద్దంగా వ్యవహరిస్తూ సత్ఫలితాలు సాధిస్తారు. మాతృసౌఖ్యాన్ని పొందుతారు. రవి,శుక్ర,గ్రహాల దోషం ఉంది. కుటుంబ సభ్యులతో సఖ్యతతో మెలగండి. ప్రయాణంలో ఆటంకాలు ఎదురౌతాయి.విరోధాలకు దూరంగా ఉండాలి. రవి,శుక్ర,గ్రహాల ధ్యానశ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.

**తుల :**



రవి,శుక్ర,గ్రహాల శుభస్థితి వల్ల విజయావకాశాలు విందు,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.బంధు మిత్రులతోఆనందంగా గడుపుతారు.ధనలాభం ఉంది. ఆరోగ్యం బాగుంటుంది.కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. శ్రమ పెరుగుతుంది.సమయానికి ఆహారం,విశ్రాంతి తీసుకోండి.పనుల్లో నిర్లక్ష్యం చేయడం వల్ల మనస్తాపానికి గురికావాల్సి వస్తుంది. కుజ,బుధ గ్రహాల స్తోత్రాలు చదివి శుభఫలితాలు పొందగలరు.

**వృశ్చికం:**




బుధ,శుక్ర,గ్రహాల శుభస్థితి వల్ల తెలివితేటలతో అందరినీ ఆకట్టుకుంటారు. ధనప్రాప్తి కలుగుతుంది. కొత్త వ్యక్తుల పరిచయం వల్ల మీలోని ప్రతిభ విస్తరిస్తుంది. గౌరవ సనామనాలు అందుకుంటారు. రవి,కుజ గ్రహాల దోషం ఉంది. వ్యవసాయం,వ్యాపారాల్లో అనుభవజ్ఞుల సలహాలు అవసరమవుతాయి. గిట్టనివారు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తారు శాంతంగా వ్యవహరించి సమస్యలను దూరం చేసుకోవాలి. రవి,కుజ గ్రహాలధ్యాన శ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

పిరికివాళ్ళు చాలాసార్లు మరణిస్తారు. ధైర్యవంతుడు జీవితంలో ఒకేసారి మరణిస్తాడు.

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



కుజ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల వ్యాపారంలో నైపుణ్యం పెరుగుతుంది.ఆర్థిక యోగం శుభప్రదంగా ఉంటుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.ఆరోగ్యం బాగుంటుంది. రవి,బుధుల దోషం ఉంది. సమయానికి ఆహారం తీసుకోవాలి.అజాగ్రత్తగా ఉంటే వివాదాలు చుట్టుముడతాడు.చెడుసావాసాల వల్ల మనో విచారం కలుగుతుంది.రవి,బుధ గ్రహాల ధ్యానశ్లోకాల పఠనం సత్ఫలితాలకు మార్గం సగమనం చేయగలదు.

**మకరం :**



శుక్రగ్రహ శుభస్థితి వల్ల కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. నూతన వస్త్ర యోగ ప్రాప్తి ఉంది. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమించే ప్రయత్నం చేస్తారు. స్థానచలన సూచితం.అనవసర ఖర్చులను అదుపు చేసుకోవాలి.దుర్జన సాంగత్యం వల్ల మానసిక ప్రశాంతత తగ్గుతుంది. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.

**కుంభం :**



రవి,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల ఉత్సాహంగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. విజయాన్ని అందుకుంటారు. ఆర్థిక స్తోమత పెరుగుతుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది.కుజ గ్రహ దోషం ఉంది.దుష్టులకు దూరంగా ఉండండి.కుజ గ్రహ ధ్యాన శ్లోక పఠనం సత్ఫలితాలకు మార్గం సుగమం చేయగలదు.

**మీనం :**



రవి గ్రహ శుభస్థితి వల్ల ఒక ముఖ్యమైన విషయమై పెద్దలను కలుస్తారు.ఆత్మవిశ్వాసం,పట్టుదలతో అనుకున్న పనిని సాధిస్తారు. మీ విజయానికి మిత్రుల సహకారం తోడవుతుంది. కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. ఆర్థికంగా నష్టాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. బంధువులతో చనువుగా ఉండరాదు. సమయానికి ఆహార విశ్రాంతులు తీసుకోవాలి. మనశ్శాంతి కోసం దైవధ్యానం చేయాలి. కుజ,బుధ,శుక్ర గ్రహాల స్తోత్రాలు చదివి శుభఫలితాలు పొందగలరు


## యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు...................................................................

పుట్టిన తేది......................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణం పేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం.................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి).............................

.............................................................................

.............................................................................

గమనిక:

కూపన్ యజ్ఞోపవీతం చిరునామాకు పంపండి.

పంపిన వారి సంతకము


## ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**


సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను



**1.** కౌండిన్యస,వైదికి,తెలగాణ్య,కాశావఝ్ఝల రామకోటి శాస్త్రి,యం.సి.ఏ.,8-8-1988,తెల్లవా॥ 4గం॥లకు, మృగశిర-3వ పాదం.మార్కాపురం,5.5",తెలుపు,సీనియర్ ఇంజనీర్,క్వయల్ కమ్మిడియా లిమిటెడ్,చెన్నైయ్,వార్షికంగా రూ. 8లక్షల 50వేలు,**కా.వి:** ఉద్యోగం చేసినా/చేయకపోయినా,సాంప్రదాయం, కనీసం ఏదైనా డిగ్రి,తెలుపు,**చిరునామా:** కే.కేశవ శర్మ, ప్రొ॥ కేశవా టైప్, కంప్యూటర్ మరియు శ్రీవెంకటేశ్వరా ఆయుర్వేద నిలయం,రథంబజార్, మార్కాపురం,ప్రకాశంజిల్లా సెల్: 9177994915, ఫోన్: 08596- 224496.



**2.** దిట్టకవి శ్రీరామచంద్ర విజయసారథి శ్రీవైష్ణవ,కౌశికస,ఆరుద్ర-2పాదం, 28-1-1972,, అర్ధరాత్రి 1.37నిముషాలు,5.5", బి.యస్.సి.,పి.సిడి.పి. యం (యం.బి.ఏ-హెచ్.ఆర్), యం.ఏ., (ఫిలాసఫి), విజయవాడలో ఇంటిపరకరముల హోల్‌సేల్ షాపులో పార్టనర్ షిప్,నెలకు రూ. 20వేలు ఆదాయం,రూ. 20లక్షల యఫ్.డిలు కలవు,4ఎకరముల మాగాణి కలదు,(సుమారు 6కోట్ల విలువ జేయును),యఫ్.డిలమీద వడ్డీగా రూ. 60వేల వడ్డీ వచ్చును. **కా.వి:** శ్రీవైష్ణ లేదా వైఖానస శాఖలకు చెందినదై ప్రథమ వివాహ వధువై ఉండవలెను.చదువు,కట్నకానుకల గురించి పెద్దగా పట్టింపులేదు. **కాంటాక్టు:** డి.పి.యస్.ఆచార్యులు, మంటడ గ్రామం,కృష్ణాజిల్లా,-521256,ఫోన్:08676-235392,సెల్:8790468016,**మరో కాంటాక్టు :** కె.ఏ.యల్.కుమారి ,పెనుగొండ,పశ్చిమగోదావరిజిల్లా,ఫోన్:08819-246431,సెల్: 995 9128561.

**3.** హరితస,వైదికి,తెలగాణ్య,భాగవతుల వెంకట రఘురామ్,బి.యస్.సి.,యం.సి.ఏ.,అకౌంటెంట్,గ్యాస్ కంపెని,గుంటూరు, నెలకు.రూ. 25వేలు,20-11-1984,ఉద॥ 10.32ని॥లకు,పొన్నూరు.చిత్తా-2వ పాదం,5.7",**కా.వి:** డిగ్రి,మంచి కుటుంబం,**కాంటాక్టు:** డి.వి.ఆర్.బ్రహ్మం,ఇం.నెం.3-28-18/57,గార్డన్ అపార్టుమెంట్స్,5వ లైన్,బృందావనం గార్డన్స్,గుంటూరు-6,సెల్:9949768923.

*గమనిక:* ఈ పేజీలో ప్రచురించదానికి వధూ/వరులు రూ.**100/-**,ఫోటోతో రూ.**200/-** పంపిన ప్రచురించగలం.**3**నెలలు రిగ్యులర్‌గా ప్రచురించుటకురూ.**250/-**,ఫోటోతో-రూ.**500/-**చెల్లించవచ్చు . -సంపాదకులు

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు ! బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు ! ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**







### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన.-సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



**ఆంధ్రకేసరి బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం,**
**7-7-18,లాయర్‌పేట,ఒంగోలు,ప్రకాశంజిల్లా**
**సెల్:08592-237827**



# వధువులు:

**1.**శ్రీవత్సస,ఆరువేయనియోగులు,పచ్చపాటి వెంకట లక్ష్మీసుధా మాధురి,బి.టెక్(కంప్యూటర్),16-8-1993,గం॥9.17ని॥ పి.యం,ప్రొద్దుటూరు,పుష్యమి-4పా,5.7",ఎరుపు,**కా.వి:**మంచి ఉద్యోగం,మంచి జీతం,**కాంటాక్టు:** పి.జానకీరామమూర్తి,డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్,ముత్యాలపాడు,ప్రకాశంజిల్లా, సెల్:7287071065.

**2.**కౌండిన్యస,ఆరువేల నియోగులు,డిడుగు కళ్యాణి,యం.సి.ఏ.,21-3-1991,ఉద॥ 7.25ని॥లకు,యర్రగొండపాలెం, కృత్తిక-3పా.,5.4",ఎరుపు,**కా.వి:** సాఫ్ట్‌వేర్.మంచి ఉద్యోగం, గుంటూరు,ప్రకాశంజిల్లాకు చెందియుండాలి.**కాంటాక్టు:**డి. నరసింహకృష్ణ,ఇం.నెం.8-110/30,పి.మోహన్‌రావు కాంప్లక్స్,నియర్ రైల్వేస్టేషన్,పిడుగురాళ్ళ-522413, గుంటూరు జిల్లా,సెల్:9491122870,949167022.

**3.**శ్రీవత్సస,ఆరువేలనియోగులు,నవులూరి పద్మప్రియ,బిటెక్, మెకానికల్,6-4-1989,రాత్రి.గం॥7.08లకు,ఒంగోలు,రేవతి -4పాదం,5.2",తెలుపు,**కా.వి:** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/మంచి ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** యన్.వి.యస్.భరత్‌కుమార్,7-10-13,ఏ,చైతన్యస్రవంతి పబ్లిక్ స్కూలు ఎదురుగా, ,లాయర్‌పేట, ఒంగోలు-523002,ప్రకాశంజిల్లా, సెల్:81252 80613.

**4.**హరితస,ఆరువేలనియోగులు,మాచిరాజు సీతాప్రత్యుష, 15-11-1994,మధ్యాహ్నం.గం॥ 2.45,చీరాల, రేవతి-4 పాదం,5.7",తెలుపు,బి.టెక్,ఇ.సి.జి,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,టెక్ మహేంద్ర, బెంగళూరు, నెలకు.రూ.30వేలు,**కా.వి:** యం.టెక్ సాఫ్ట్‌వేర్,డాక్టర్/ప్రభుత్వ అధికారి,**కాంటాక్టు:** యం.శేష మోహనరావు,అడ్వకేట్,రామ్‌నగర్,4వలైన్,ఇం.నెం.37-1-415(9),ఒంగోలు,సెల్:08592-234673.

**5.**భారద్వాజస,ఆరువేల నియోగులు,శింగంపల్లి సాయి అభినయ.బి.టెక్,(ఇఇఇ),21-9-1995,మధ్యాహ్నం.11.15లకు, పొదిలి,ఆశ్లేష-4వ పాదం,5.4",తెలుపు,**కా.వి:** బ్యాంకు ఉద్యోగి/సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,**కాంటాక్టు:** సుబ్బారావు,టీచర్, గియర్ గీతా హాస్పటల్,యం.ఆర్.ఓ ఆఫీసులైన్,పొదిలి,ప్రకాశంజిల్లా,సెల్: 9905626383,9912729187.

**6.**భారద్వాజస,ఆరువేలనియోగులు,చాగలకొండ శ్రావ్య, బి.టెక్(ఇ.సి.ఇ),27-1-1993,ఉదయం.గం॥4.45ని॥లకు కడప,5.4",ఎరుపు,**కా.వి:** మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** శేషగిరి రావు, టీచర్స్ కాలని,వింజమూరు,నెల్లూరుజిల్లా,సెల్ 9440749867

వైదీకులు

**7.**ఆత్రేయస,వైదికి,తెలగాణ్య,యడ్డవాలి వెంటక లక్ష్మీసుబ్రమణ్య భారతి,బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,యం.యన్.సి. ఆటోస్,బెంగళూరు, 20/21-7-1992,ఉద॥2.51ని॥లకు,ఉత్తరాభాద్ర,ఒంగోలు,5.4", తెలుపు,**కా.వి:** బి.టెక్/యం.బి.ఏ/యం.యస్.సి,**కాంటాక్టు:** వై.రామకృష్ణ అడ్వకేట్,8-2-17,కొత్తపేట,ఒంగోలు,సెల్:9885093276.

**8.**కాశ్యపస,వైదికి,ములకనాడు,ఆలూరు సాయిలక్ష్మి,బి,టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,ఇన్‌ఫోర్సెస్,బెంగళూరు,16-6-1989,రాత్రి॥10.10ని॥,తిరుపతి విశాఖ-4వ పాదం,5.5",తెలుపు,**కా.వి:** బి.టెక్/యం.టెక్,**కాంటాక్టు:** ఆలూరి శివప్రసాద్,యం.డి.ఓ,ఇం.నెం.6-505,నారాయణనగర్, కుప్పం రోడ్,పెట్రోలు బంకు దగ్గర,బి.కోట,చిత్తూరుజిల్లా,సెల: 94939 47942.

**9.**వైదికి,వెలనాడు,కౌండిన్యస,ఓరుగంటి అక్షతులసి,బి.టెక్,27-8-1993,ఉదయం.8.53,టంగుటూరు,పూర్వాషాఢ-1,5.5",**కా.వి:** బ్యాంకు ఆఫీస్/ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** ఓ.వి.యస్.శ్రీనివాసప్రసాద్, హెచ్.ఓ.డి.ఇ.సి.ఇ,క్విస్ కాలేజి,ఒంగోలు,ప్లాట్ నెం.204,అభయ రెసిడెన్సీ 4వ లైన్,భాగ్యనగర్,ఒంగోలు,సెల్:9440574211.

**10.**భరద్వాజస,వైదికి,తెలగాణ్య,సముద్రాల శాయిలక్ష్మి శశికళ,బి.టెక్ 24-5-1995,ఉద॥10.39,ఒంగోలు,ఉత్తరాభాద్ర-3వ పాదం,**కా.వి:** బి.టెక్/యం.టెక్/గజిటెడ్ ర్యాంకు ఆఫీసర్,**కాంటాక్టు:** లక్ష్మీ,జూనియర్ అసిస్టెంట:.జెడ్.పి.హెచ్.స్కూలు,పేర్నమిట్ట,ప్లాట్‌నెం.28,జెడ్.పి.కాలని, యం.యం.రోడ్,ఒంగోలు,సెల్:9705073861.

**11.**కాశ్యపస,వైదికి,తెలగాణ్య,తెలకపల్లి సాయిఅనూష,బి.యస్.సి. యం.బి.ఏ,20-6-1991,మధ్యాహ్నం.గం॥5.24ని॥లకు,ఒంగోలు,హస్తా-3వ పాదం,5.7",తెలుపు,**కా.వి:** బ్యాంకు/సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,**కాంటాక్టు:** టి.వి.రమణయ్య.డ్రాయింగ్ టీచర్,యం.యస్.యన్.జెడ్.పి.హైస్కూలు మార్టూరు,ప్రకాశంజిల్లా,సెల్:9848859620/9014577229.

**12.**కాశ్యపస,వైదికి,తెలగాణ్యం,శ్రిష్టిలక్ష్మి మైత్రేయి,బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,బెంగళూరు,30-9-1992,ఉదయం.8.45.ఒంగోలు, విశాఖ-4,**కా.వి:** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,**కాంటాక్టు:** యస్.లక్ష్మీకాంతం, రిటైర్డ్ లెక్చరర్,6-380-3,రెండవలైన్, ఆంధ్రకేసరి నగర్,కర్నూలు రోడ్,ఒంగోలు,సెల్: 9441885179.

**13.**కౌండిన్యస,వైదికి,తెలగాణ్య,శనగల నాగప్రవీణ,బి.కామ్.,యం. యన్.సి.బెంగళూరు,8-5-1990,ఉదయం.3.38,చిలుకలూరిపేట, చిత్తా-3,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** యస్.వి.సుబ్బారావు,సి-పురాణం ధనలక్ష్మి,శాంతినగర్,గణపవరం,నాదెళ్ళమండలం,గుంటూరు జిల్లా,సెల్: 9490742611/9030861772.

**గమనిక: ఇక ఈ పేజీలో ప్రతినెలా ఒక్కొక్క జిల్లా వివాహ సమాచారం ప్రచురిస్తాము. గమనించగలరు. -సంపాదకులు**

## వివాహ పరిచయ వేదికల సమాచారం

### జనవరి 22వతేదీన కూకట్ పల్లిలో ఘనాపాఠీలు,వేదపండితులు,అర్చకులకు ఉచిత వివాహ పరిచయవేదిక పరిచయ వేదిక

రాష్ట్రస్థాయి ప్రత్యేక బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఈనెల 22వతేదీ కూకట్‌పల్లి న్యూ బాలాజీనగర్ కాలని కూకట్‌పల్లినగర బ్రాహ్మణ సమాఖ్య భవనంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఘనాపాఠీలు, వేదపండితులు, అర్చకులు, స్మార్తలు, వైష్ణవ–శివాలయ అర్చకులు,పూర్వ–అపర పురోహితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని వారు పేర్కొన్నారు. **వివరాలకోసం:** 9989229271,9866552247,9704090108,9440093808, 92462 18790 నెంబర్లను సంప్రదించగలరు.

### ఫిబ్రవరి 12న చెన్నైయ్‌లో పెళ్ళిచూపులు-వివాహ నిశ్చయం

చెన్నైయ్‌లోని తెలుగు బ్రాహ్మణ మహాసభ వారు ఫిబ్రవరి 12వతేదీన **"పెళ్ళిచూపులు- వివాహనిశ్చయం"**అనే పేరుతో వధూవరుల పరిచయ వేదికను నిర్వహిస్తున్నారు. ఉదయం. 8గంటల నండి సాయంత్రం 3గంటల వరకు చచెన్నైయ్‌లోని టి.నగర్,72బాజుల్లా రోడ్డులోగల శారదా భవన్,శ్రీరామకృష్ణ మిషన్‌వారి మెట్రిక్‌లేషన్ హైస్కూలులో ఇన్‌ఫోర్సిస్ హాలు నందు ఏర్పాటు చేశారు. **వివరాలకు:** 9962768780,ఈ.మైల్: తెలుగుబ్రాహ్మణ జిమైల్ డాట్ కమ్. జనవరి 31లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

గమనిక: ఈ పేజీలో ఉచిత వివాహ పరిచయవేదికల సమాచారం ప్రచురిస్తాము. వివాహపరిచయవేదికలవారు వినియోగించుకోగలరు. –సంపాదకులు

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:.......................................................................................

పుట్టిన తేది:.........................

నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:.......................................

ఎత్తు:.................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:..................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..........................................................

..........................................................................................................................

పూర్తి చిరునామా::–..................................................................................................

..........................................................................................................................

ఫోన్:............................. సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్చరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# యజ్ఞోపవీతం

## ప్రకటనదారులకు అద్భుత అవకాశం !

ఒక ప్రకటన ధరకే రెండో మాసంలో ప్రకటన ఉచితంగా పొందండి !

**ఇది మల్టీకలర్‌కు వర్తిస్తుంది. బ్లాక్ & వైట్ రూ. 250/-ల నుండి రూ. 10,000/-ల (కలర్) వరకు అవకాశం కలదు. (వెనుక పేజీ మినహా)**

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.
ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. [illegible] Yagnopaveetham - 2016-2018 Despatch Date : every Month 4
January 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20505/2007, Postal Licence No. [illegible]-2017 to 31-12-201

Website : www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.



మన సత్రంలో గోశాల వున్నది.
గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

### ఈ సత్రంలో ఉన్న వసతులు :

- శుచి శుభ్రతతో కూడిన భోజనం.
- సత్రంలోని మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్యూరిఫైడ్ వాటర్.
- మీరు భోజనానికి వచ్చే ముందు అంటే మధ్యాహ్నం 12 గంటల లోపుగా ఎంతమంది భోజనానికి వస్తున్నది తెలిపితే భోజనం సిద్ధం చేయబడును. ఆలస్యమైతే ముందుగా తెలిపిన భోజన సౌకర్యం కలుగ చేయబడును.

### ఈ సత్రంలో వసతి సౌకర్యాలు :

- ప్రతి గదిలో వేడి నీటి సౌకర్యం.
- పరిశుభ్రతతో మంచి బెడ్ షీట్స్ కలిగిన బెడ్ సౌకర్యం.
- ఏ.సి./నాన్ ఏ.సి. గల గదులు కలవు.
- వెస్ట్రన్ / మామూలు లెట్రిన్స్ సౌకర్యం కలవు.
- ఇన్వర్టర్ వసతి కలదు.

రూము కావలసిన వారు ముందుగా బుక్ చేసిన వారి పేరుతో రిజర్వు చేయబడును.

**మహా శివరాత్రి సందర్భంగా అన్నదానానికి విరాళాలు పంపిన ప్రత్యేకంగా శివరాత్రి సందర్భముగా విచ్చేయు యాత్రికులకు " ఉచిత భోజన వసతి " కల్పించబడును.**

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా. సెల్ :9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.